ముగిసిన అధ్యయనోత్సవాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈనెల 2 ప్రారంభమైన అధ్యయనోత్సవాలు శనివారంతో ముగిశాయి.ఉదయం ఆలయంలో నిత్యారాధన అనంతరం లక్ష్మీనరసింహస్వామిని అలంకరించి ఆల్వారుల ముందు ప్రబంధ పారాయణం చేపట్టారు.అనంతరం ఉత్సవమూర్తులకు తిరు కలశ స్నాపన వైభవంగా చేపట్టారు.ఈ ఉత్సవాల్లో ధర్మకర్త నర్సింహామూర్తి, ఈఓ ఎన్.గీత, ఉపకార్యనిర్వహణ అధికారి,సహాయ కార్యనిర్వహణఅధికారులు,పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.





అనుదినం జనస్వరం

నవ తెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

ఆదివారం 08 జనవరి 2023

ఆర్థికంసాయం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

బొడ్డుపల్లి నరసింహ అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబ ఆర్థిక ఇబ్బందులు చూసి ఎంజీ యూత్ సభ్యులు చిట్యాల పట్టణంలో గల ఇంటి వద్ద 29 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని నరసిమ్మ భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, ఎంజి యూత్ అధ్యక్షులు బొడ్డుపల్లి శేఖర్, ఖమ్మంపాటి నరసింహ ,ఏళ్ల మల్లేశం, జంగయ్య, ముత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు కన్నీళ్లే...

- వేతనాలు అందక మిషన్ భగీరథ సిబ్బంది వెతలు
- అమలు కాని సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఇంటిటికి మంచి నీరు అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని తీసుకొచ్చింది. పథకం అమలు కోసం గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) శాఖలో పనిచేస్తున్న సిబ్బందిని 2018 లో ఈ ప్రాజెక్టులోకి విలీనం చేశారు. ప్రాజెక్టు నిర్వహణకు సిబ్బంది అవసరమవడంతో ప్రభుత్వం పథకం నిర్వహణ భాద్యతలను జీవీపీఆర్, రాఘవ, మేఘాతో పాటు మరికొన్ని కంపెనీలకు అప్పగించింది. పదేళ్ళపాటు నిర్వహణ కాంట్రాక్టు దక్కించుకున్న కంపెనీలు కార్మికశాఖ నిబంధనల మేరకు లైన్‌మెన్లు, పంప్ ఆపరేటర్లు, ఫిట్టర్లు, సూపర్‌వైజర్లను నియమించుకున్నారు. వీరితో పాటు పని చేయించుకుంటున్న ఏజెన్సీలు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంటింటికి నీటిని అందించే కార్మికుల కంటిలో కన్నీళ్లే మిగిలాయి. తమ హక్కుల సాధన కోసం పెండింగ్‌లో ఉన్న జీతాల విడుదల కోసం కార్మికులు ఆందోళన బాట పట్టారు.

ఉమ్మడి జిల్లాలో ఐదు ప్లాంట్లు...

రాష్ట్ర వ్యాప్తంగా 11 ఏజెన్సీల ద్వారా సుమారు 16 వేల మంది కార్మికులు పని చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రతి ఇంటికి మంచి నీరు అందించాలని ప్రతి రెండు నియోజకవర్గాలకు ఒకటి చొప్పున ట్రీట్మెంట్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఉమ్మడి జిల్లాలో అవంతీపురం, పానగల్లు, లింగగూడ, పజ్జూరు, ఇమామ్‌పేట ప్రాంతాల్లో ప్లాంట్లను ఏర్పాటు చేసి అందులో లైన్‌మెన్లు, పంప్ ఆపరేటర్లు, ఫిట్టర్లు, సూపర్‌వైజర్‌లను నియమించారు. వీరు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1,555 మంది కార్మికులు అవుట్ సోర్సింగ్ కింద పని చేస్తున్నారు.

24 గంటల పని...అందని కనీస వేతనం...

జిల్లాకు ఒక్కొక్క రీతిలో జీతాలు ఇస్తూ కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు. కొన్ని ఏజెన్సీలు రూ.7 వేలు, రూ. 9 వేలు చెల్లిస్తున్నారు. నిబంధనల ప్రకారం స్కిల్డ్, సెమి స్కిల్డ్, ప్లాంట్ సూపర్ వైజర్, ల్యాబ్ కెమిస్ట్రీలకు రోజుకు రూ. 1023 .19 చొప్పున చెల్లించాలి. పంపు, కెమికల్, హౌస్ ఆపరేటర్, మెకానికులకు రోజుకు రూ. 630.51 , లైన్ మెన్, హెల్పర్, ఎలక్ట్రిక్ హెల్పర్, గార్డెనర్‌కు రోజుకు రూ. 569 .67, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్‌కు రూ. 685.81 ల్యాబ్ అసిస్టెంట్‌కు రూ. 713.47 వాచ్ మెన్‌కు రోజుకు రూ. 542.01 చొప్పున చెల్లించాలి. కానీ ఇందుకు విరుద్ధంగా చెల్లింపులు జరుగుతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అందరికి సమన వేతనం ఉండాలనే జిల్లా అధికారి సూచన మేరకు గతంలో రూ.



9,730 ఇవ్వగా ప్రస్తుతం రూ.10,475 ఇస్తున్నారు. కార్మికుల వేతనాల్లో జాప్యం జరుగుతున్న కార్మిక శాఖా మాత్రం పట్టించుకోక పోవడంతో విమర్శలకు తావిస్తున్నాయి.

సమ్మె బాట పట్టిన కార్మికులు...

రాష్ట్ర వ్యాప్తంగా భగీరథలో పనిచేస్తున్న తమకు ఒకే రకమైన వేతనాలు ఇవ్వాలని, స్టేట్ పాలసిని తీసుకురావాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలని కార్మికులు సమ్మె బాట పట్టారు. అన్ని ట్రీట్మెంట్ ప్లాంట్ల వద్ద కార్మికులు శనివారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. వేతనాలు ఇచ్చేంత వరకు ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాగా వెజ్ బోర్డు ప్రకారం జీతాలు ఇవ్వాలని 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలనీ, పీఎఫ్, ఈఎస్ఐ వర్తింప చేసి ఐడి కార్డులు జారీ చేసి వారాంతపు సెలవులు, నేషనల్ హాలిడేస్‌లో నాలుగింటికి జీతాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా టైం స్కేల్‌ని అమలు చేయాలనీ కోరుతున్నారు.

కార్మికుల డిమాండ్స్ ఇవే...

భగీరథ కార్మికులకు రెగ్యులర్ చేయాలి. కనీస వేతనం రూ. 26 వేలు అందించాలి. పెండింగ్ లో ఉన్న బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలి. పీఎఫ్, ఈఎస్ఐ గుర్తింపు కార్డులు, ఇతర సౌకర్యాలు కల్పించాలి. ప్రతి కార్మికుడికి బోనస్, పీఆర్సీ అమలు చేయాలి. 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలి. 10 వ తేదీ లోపు వేతనాన్ని చెల్లించాలి. కార్మికులకు హెల్త్ కార్డులు యూనిఫామ్ ఇవ్వాలి. ప్రతి కార్మికుడికి వీక్లీ ఆఫ్ అమలు చేయాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే జాతీయ, రాష్ట్ర సెలవులు అమలు చేయాలి.

కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలి

తుమ్మల వీరారెడ్డి (సీఐటయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు)



మిషన్ భగీరథ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ వెంటనే నెరవేర్చాలి. పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలి. కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలి. పీఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలి. 8 గంటల పని విధానాన్ని అమలు చేసి సంక్షేమ పథకాలు వర్తింపచేయాలి. కార్మికులకు హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా బలమైన ఉద్యమాలు చేస్తాం.

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

వేణు నాయక్ (అవంతీపురం)



మిషన్ భగీరథలో పని చేస్తున్న కార్మికులకు తక్షణమే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. అప్పటి వరకు కనీస వేతనం అమలు చేయాలి. పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల జీతాన్ని మంజూరు చేయాలి. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం వర్తింప చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. 8 గంటల పని విధానాన్ని అమలు చేసి సంక్షేమ పథకాలను వర్తింప చేయాలి.

ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి

నవతెలంగాణ-నకిరేకల్



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతు కార్మిక ప్రజ వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్ గ్యాస్ వంటి ధరలు విపరీతంగా పెంచడం వల్ల నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజల సంపదలైన రైల్వే, విమానయానాలు, బొగ్గు గనులు, టెలికాం ,ఎల్ఐసి వంటి ప్రభుత్వ సంస్థలను కారు చౌకగ అమ్మడమే కాకుండా ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారన్నారు. సీబీఐ, ఈడీ వంటి నిఘా సంస్థలను చేతిలో పట్టుకొని రాజ్యాంగ విరుద్ధ చర్యలకు పాటుపడుతున్నారని, కేంద్ర ప్రభుత్వం విధానాలను ఎండగట్టడానికి లౌకిక ప్రజాతంత్ర వామపక్ష శక్తులు ఏకం కావాలని ఏకం కావలసిన అవసరము ఉందని చెప్పారు. దక్షిణ తెలంగాణ ప్రాంతాలలో బలపడడానికి మునుగోడులో రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేసి ఉపఎన్నికలు తెచ్చారని విమర్శించారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ కొత్త పరిశ్రమలు ఏమో కానీ ఉన్న పరిశ్రమలు మూయించి నిరుద్యోగ సమస్యలను పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు కేంద్రం దాసోహం అయిందని, ఈ సమస్యలన్నీ ఎండగట్టవలసిన ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ విఫలమైందన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్టా నగేష్, బొజ్జ చిన్న వెంకులు, పింజర్ల సైదులు, రాచకొండ వెంకన్న, అవిశెట్టి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు కార్యక్రమం కేసీఆర్ రూపకల్పన

- ఈనెల 18న కేసిఆర్‌తో ప్రారంభం
- కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొనాలి
- కంటి వెలుగు అవగాహనాసదస్సులో మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

రాష్ట్రంలో కంటి సమస్యలతో అంధత్వంతో బాధపడుతున్న ప్రజలకు కంటి వెలుగు ద్వారా ఈ నెల 18 నుండి ప్రతి గ్రామం, వార్డులో క్యాంప్‌లు నిర్వహించి పరీక్షలు చేసి కళ్లద్దాలు అందించడం ముఖ్య ఉద్దేశంగా కంటి వెలుగు కార్యక్రమమని ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు రూపకల్పన చేశారని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా అధికారులతో నిర్వహించిన కంటి వెలుగు అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా మంత్రి హాజరై మాట్లాడారు. మొదటి విడత నిర్వహించిన కంటి వెలుగు ద్వారా మంచి ఫలితాలు వచ్చాయని తెలిపారు. ఈ నెల 18 న సీఎం కేసీఆర్ హైద్రాబాద్ నుండి కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభిస్తారని తెలిపారు. 18 నుండి ప్రారంభించి ప్రజల దగ్గరకే వెళ్లి పరీక్షలు చేసి 100 రోజుల్లో కార్యక్రమం పూర్తి అవుతుందన్నారు. అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు పంపిణీ జరుగుతుందన్నారు.



ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు సర్పంచ్ లు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలందరూ ఈ నెల 18 నుండి ప్రారంభం అయ్యే కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కంటి వెలుగు ఏ రోజు ఏ గ్రామంలో నిర్వహిస్తారు, ఆ షెడ్యూలను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులకు అధికారులు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, రాష్ట్ర అగ్రోస్ చైర్మెన్ విజయ సింహారెడ్డి, ట్రైకార్ చైర్మెన్ రాంచంద్ర నాయక్, జెడ్పీ చైర్మెన్‌లు బండ నరేందర్‌రెడ్డి, దీపికా యుగంధర్, సందీప్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి, ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిషోర్, రవీంద్రకుమార్, భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, జిల్లా కలెక్టర్‌లు టీ.వినయ్ కృష్ణారెడ్డి, హేమంత్ కేశవ్ పాటిల్, పమేలా సత్పతి, అదనపు కలెక్టర్‌లు ఖుష్బు గుప్తా, దీపక్ తివారీ, ఉమ్మడి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ, బెంగళూరు వారి ఆధ్వర్యంలో రెండు బ్యాచులలో జరిగిన ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమం శనివారం ముగిసింది.ఈ సందర్భంగా డీఈఓ నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ఈ పోటీ ప్రపంచానికి అనుగుణంగా తీర్చిదిద్దాలన్నారు. అందుకు ఉపాధ్యాయులు శాస్త్ర సాంకేతిక రంగాలలో సుస్థిర అభివృద్ధి కై పరిశోధనలు చేయాలని కోరారు.జాతీయస్థాయి సంస్థలలో సెమినార్లు, రీసెర్చ్ పేపర్లు ఇవ్వాలని, అందుకు వృత్త్యంతర శిక్షణలు ఉపయోగపడతాయన్నారు. శాస్త్రీయ ఆలోచనలు పెంపొందేలా ఉపాధ్యాయులు బోధించాలని, అందుకు ఉపాధ్యాయులు సబ్జెక్ట్ పై నిరంతరం అప్డేట్ ఉండాలన్నారు.రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ మెంబర్, ప్రముఖ సైన్స్ సాహిత్య రచయిత్రి చాగంటి కృష్ణకుమారి మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాపులర్ సైన్స్ ద్వారా విద్యార్థులకు పాఠాలు నేర్పాలన్నారు.విద్యార్థులు సైంటిస్టులుగా ఎదిగేలా వారిని ప్రోత్సహించాలన్నారు.ఈ



కార్యక్రమంలో ఉపాధ్యాయులు రసాయన శాస్త్రం, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రాలలో కొన్ని భావనలపై ప్రయోగాలు చేశారు.కృత్యాధార బోధనా పద్ధతిలో కొన్ని కఠినఅంశాలను విద్యార్థులకు అర్థమయ్యేలా ఎలా బోధించాలో నేర్చుకున్నారు.ఈ కార్యక్రములో రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ, బెంగళూరు నుంచి జయ తీర్థారావు, రిసోర్స్‌పర్సన్లు పద్మప్రభ, పీర్యావలి, కరీమా, సెక్టోరల్ అధికారి శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి భరణికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పెరిగిన ధరలతో పేదల జీవనం అస్తవ్యస్తం

- వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య

నవతెలంగాణ-రామన్నపేట

పెరిగిన నిత్యావసర ధరలతో పేదల జీవనం అస్తవ్యస్తంగా మారిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక కె.జె భవన్‌లో శనివారం పట్టణ వ్యవసాయ కూలీల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ధరలతో సామాన్యులపై పెను భారాలు మోపుతున్నారన్నారు.ఉపాధి దొరకక చేసిన కూలీ కూడ గిట్టుబాటు కాక ఇల్లు గడవని పరిస్థితి నెలకొందన్నారు. కనీసం పిల్లలను చదివించుకోలేని దుర్బర పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన నిత్యావసర ధరలపై ప్రజలు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ కమిటీ ఎన్నుకున్నారు.అధ్యక్షురాలుగా బింగి కమలమ్మ, కార్యదర్శిగా మోటె అనూష, ఉపాధ్యక్షులుగా శానగొండ భాగ్యమ్మ, మోటె శాంతి, సహాయ కార్యదర్శులుగా కేశబోయిన మంగమ్మ, మాంద్ర సునీత, కోశాధికారి మోటె మమత సభ్యులుగా పల్సం లక్ష్మీ, చెర్కు పార్వతమ్మ, కట్టెల సరిత, రేపాక ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాలకు రక్షణ కల్పించాలి

నవతెలంగాణ-భువనగిరి

జిల్లాకేంద్రంలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహాన్ని యథాస్థలంలో ఉంచి విగ్రహం చుట్టూ రక్షణ ఏర్పాటు చేసి విగ్రహాన్ని అలంకరించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అన్నంపట్ల కృష్ణ,సందెల రాజేష్ అన్నారు.స్థానిక సుందరయ్య భవన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.జిల్లాకేంద్రంలోని మహనీయుల యొక్క విగ్రహాలకు రక్షణ లేదన్నారు.అదేవిధంగా విగ్రహాల చుట్టూ చిరు వ్యాపారులు దుకాణాలు పెట్టి మహనీయుల యొక్క విగ్రహాలు కనిపించకుండా అడ్డుగా పెడుతున్నారన్నారు.వారిపై స్థానిక మున్సిపల్ శాఖ చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా మహనీయుల యొక్క విగ్రహాల చుట్టూ అభివృద్ధి చేసి ప్రజలకు మహనీయుల యొక్క చరిత్ర తెలిసే విధంగా గోడలపై రచనలు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజు,శివ,సురేష్,కృష్ణ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-వలిగొండ

మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద అసంపూర్తిగా ఉన్న రిక్వెస్ట్ బస్టాప్‌కు నిధులు కేటాయించాలని, బీబీనగర్‌లో కొనసాగుతున్న వలిగొండ ఎస్సీ బాలికల పాఠశాలను వలిగొండకు తరలించి సొంత భవనము నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-గుండాల

మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన బొట్ల దుర్గాప్రసాద్ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు.శనివారం మృతదేహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం మృతుడి దహన సంస్కరణల నిమిత్తం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహకారంతో రూ.5 వేల ఆర్థికసాయాన్ని బీఆర్ఎస్ నాయకులు మృతుడి కుటుంబసభ్యులకు అందజేశారు.ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తుమ్మ చిన్నపరెడ్డి,ఎంపీటీసీలఫోరం మండల అధ్యక్షుడు బొంగు శ్రీశైలంయాదవ్,రైతు కోఆర్డినేటర్ బాశెట్టి యాదగిరి,నాయకులు చెరుపెల్లి సిద్ధులు, వీరస్వామి, నర్సింహ,రాములు తదితరులు పాల్గొన్నారు.



అవంతిపురం గ్రామ ప్రజల సమస్యలు పరిష్కరించాలి

- ప్రజా సమస్యల అధ్యయన యాత్రలో జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో ఉన్న బేడా బుడుగ జంగాల కాలనీలో ప్రజలు గత కొన్ని నెలల నుండి తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే జులకంటి రంగారెడ్డి అన్నారు. శనివారం ఆ గ్రామాన్ని సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలను వినే ప్రజా ప్రతినిధులు కానీ, అధికారులు కానీ ఎవరూ లేరని ఆరోపించారు. పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న అవంతిపురం గ్రామంలో ఉన్న బుడగ జంగాల కాలనీ ఎక్కడో మారుమూల అడవి ప్రాంతంలో జీవిస్తున్నట్టుగా ఉన్నదని, వారికి తాగడానికి నీరు నడవడానికి రోడ్డు, డ్రయినేజీ, విద్యుత్తు, పక్క గృహాల సౌకర్యం లేక దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాముఖ్యత కలిగిన మిర్యాలగూడ పశువుల సంత, మిర్యాలగూడ మార్కెట్ యార్డు, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఇవన్నీ ఉన్న ప్రజల సమస్యల పరిష్కారం చేసే అధికారులు లేకపోవడం బాధాకరమన్నారు. మిషన్ భగీరథ నీటి శుద్ధి కర్మాగారం పక్కనే ఉన్న మిర్యాలగూడ హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రజల దాహాన్ని తెరుస్తున్న ఆ మిషన్ భగీరథ నీళ్లు అవంతిపురం గ్రామ ప్రజల గొంతు తరపడానికి రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలో చిన్న చిన్న గుడిసెలు వేసుకుని ప్రభుత్వం ఇస్తానన్న డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఎప్పుడు ఇస్తారో అని ఎదురుచూస్తూ ఉన్నారని పేర్కొన్నారు. తక్షణమే వారికి పక్కా గృహాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సరైన విద్యుత్ సౌకర్యం లేకపోవడం వలన వారు విష సర్పాలతో సహజీవనం చేస్తూ అర చేతిలో ప్రాణాలు పెట్టుకుని కాలం గడుపుతున్నారని చెప్పారు. తక్షణమే అధికారులు, ప్రజాప్రతినిధులు అక్కడికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కారం చేయకపోతే సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి ఆ ప్రజానీకానికి అండగా నిలబడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, మాజీ ఎంపీటీసీ లింగయ్య, పార్టీ శాఖ కార్యదర్శి కోటయ్య, డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రధాని శీను, మోతే సైదులు, వెంకన్న, కోటేశ్వర్, పాల్గొన్నారు.

స్థానిక సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తాం

- ఈనెల 26న రైతాంగం భారీ ట్రాక్టర్ ర్యాలీ
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని, స్థానిక సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాడుతామని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం నల్లగొండ మండలం రసూల్‌పురం గ్రామంలో జరిగిన సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రసూల్‌పురం టూ దుప్పలపల్లి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని కోరారు. రసూల్‌పురం గ్రామంలో కాలువ కట్ట తెగి ఏడాది గడుస్తున్నా నేటికీ ఐబీ అధికారులు కాలువ కట్టను పూడ్చే పని చేయలేదని విమర్శించారు. ఈ నెల 26న నల్లగొండ జిల్లా కేంద్రంలో రైతాంగం భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతు మద్దతు ధర చట్టం పార్లమెంటులో చేయాలని రైతు వ్యతిరేక విద్యుత్ సంస్కరణ బిల్లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజల సమస్యలు గాలి వదిలేసిందని, ప్రజలపై విపరీతమైన భారాలు మోపుతూ నడ్డి విరుస్తుందన్నారు. రైతాంగానికి అవసరమైన



వ్యవసాయ ఎరువులు పురుగుమందుల ధరలు విపరీతంగా పెంచిందని, దీనికి మద్దతు ధరల చట్టం చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగిల్విండో డైరెక్టర్ సయ్యద్ హాసం మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వాలు పాటుపడడం లేదని, రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని, రైతులకు మద్దతు ధర చట్టం చేసే వరకు ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నలుపురాజు సైదులు, గ్రామ సర్పంచ్ గుండెబోయిన వెంకన్న, మండల కమిటీ సభ్యులు దొండ కృష్ణారెడ్డి, జిల్లా అంజయ్య నలుపరాజు సైదులు, కొండ వెంకన్న, పోలే సత్యనారాయణ, బొల్లు రవీందర్, కట్ట అంజయ్య, కందే యాదగిరి, రసూల్‌పురం గ్రామ కార్యదర్శి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- కార్మికుల సమ్మెకు జూలకంటి మద్దతు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిషన్ భగీరథ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని అవంతిపురం ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద మిషన్ భగీరథ కార్మికుల రిలే నిరాహార దీక్షలకు శనివారం ఆయన మద్దతు తెలిపి రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జూకంటి మాట్లాడుతూ మిషన్ భగీరథ కార్మికులకు గత 4 నెలల నుండి వేతనాలు రాక ఇబ్బంది పడుతున్నారని, ప్రతి మూడు నెలలకు ఒకసారి కార్మికులు ఉద్యమాలు చేస్తేనే వారికి వేతనాలు వచ్చే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అలాకాకుండా ప్రతి నెల మొదటి తారీఖున వారికి వేతనాలు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారిని ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని, వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. కనీస వేతన చట్టం అమలు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మిషన్ భగీరథ కార్మికులను సమీకరించి సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారు మల్లేష్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మల్లు గౌతమ్‌రెడ్డి, మిషన్ భగీరథ కార్మికులు రవి, వేణు, సందీప్‌రెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు. ఈనెల 08 నుండి 10 వరకు రాష్ట్ర రాజధానిలో జరగబోయే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర మహాసభ వాల్‌పోస్టర్లను శనివారం భువనగిరి పట్టణంలోని ఆయన నివాసంలో అవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. వార్తల సేకరణలో వాటిని ప్రచురించడంలో జర్నలిస్టుల కృషి మరువలేనిదన్నారు. గత ప్రభుత్వాలకంటే నేడు తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం



ఎంతో కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(హెచ్-143) జిల్లా నాయకులు, జూకంటి అనిల్, జాన్సన్, దుడక రామకృష్ణ, కేతావత్ తిరుపతినాయక్, ఉపేందర్‌రెడ్డి, శ్రీవారి, కందుల శ్రీనివాస్, ఇంతియాజ్, ఇస్తియక్, గోవర్ధనాచారి, సక్కునాయక్, శ్రీహరి, శేఖర్, చంద్రం, శివ, శ్రీశైలం, రాజు, నర్సింహ, జాకీర్,దిలీప్, బాలరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను నివారించాలి

నవతెలంగాణ-రామన్నపేట

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ ప్రభుత్వాన్ని కోరారు.శనివారం స్థానిక మండల రిసోర్స్ కేంద్రంలో మండలంలోని మునిపంపుల కాంప్లెక్స్ పరిధి స్కూల్‌లో టీఎస్‌యూటీఎఫ్ 5వ మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 13, 14 లలో రంగారెడ్డి జిల్లా మన్నెగూడ లో జరగనున్న రాష్ట్ర మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్‌కుమార్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు కె సోని, కట్ట కృష్ణ, ఆనంద్,కృష్ణవేణి, క్రిష్ణయ్య, మునిపంపుల ఉపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,విజయ్ రెడ్డి, పీఈటీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
ఆదివారం 08 జనవరి 2023

బుచ్చిరెడ్డికి తెలుగు తేజం జాతీయ పురస్కారం

నవతెలంగాణ-నల్లగొండ



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చండూరులో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేయుచున్న కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి సాహిత్య రంగంలో చేస్తున్న సేవలకుగాను తెలుగు తేజం జాతీయ విశిష్ట సేవా పురస్కారానికి ఎంపికైనట్టు పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షుడు చిలుముల బాల్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8న చిట్యాల లోని రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ లో 4వ వార్షికోత్సవం సందర్భంగా ప్రముఖ కవి, రచయిత ఏనుగు నరసింహారెడ్డి, విమలక్క తదితర ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఈ పురస్కారం అందజేయ నున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న ధరావత్ మంగమ్మ కుమార్తె అనూష రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. శనివారం టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు యం.డి యూసుఫ్ , చెనగోని రాజశేఖర్ , నర్సింగ్ మహేష్ ,వంటెపాక నక్షత్, నాగరాజు, శ్రవణ్, దైద సురేష్, వెంకటేష్, మధు, నవీన్, రవి, బక్కులు, సోములు, లక్ష్మయ్య పందిరి సతీష్ పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలకు సిద్ధం కండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్

నవతెలంగాణ-హాలియా



రానున్న కాలంలో స్థానిక ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. శనివారం హాలియాలో స్థానిక సుందరయ్య భవన్‌లో నిర్వహించిన నాగార్జున్ సాగర్ నియోజకవర్గ సీపీఐ(ఎం) జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రజలపై పెనుబారాల మోపుతూ సంపన్న వర్గాల కొమ్ముకాస్తున్నారన్నారు. పీఎం ప్రణామం పేరుతో రైతు వ్యతిరేక చట్టాలను రైతులపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్‌పరం చేస్తూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారన్నారు. మోడీ అధికారంలోకి వచ్చి 9 ఏండ్లకాలంలో సంపన్నుల ఆస్తులు రెట్టింపు చేస్తూ సామాన్యుల నడ్డి విరుస్తున్నారన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పరిరక్షించి రెండు లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని, స్వామినాథన్ కమిటీ సిఫారసులు అమలు చేయాలని, 44 కార్మిక చట్టాల సవరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 5న జరిగే ప్రజా సంఘాల చలో ఢిల్లీ కార్యక్రమానికి సీపీఐ(ఎం) సంపూర్ణ మద్దతునిస్తుందని తెలిపారు. హాలియాలో 48 సర్వే నెంబర్‌లో ఉన్న పేదలకు ఇండ్ల స్థలాల, పట్టాలు ఇవ్వాలని గతంలో కొనుగోలు చేసిన ఇళ్ల స్థలాలను తక్షణమే అర్హులైన పేదలకు పంచాలని, అర్హులైన పేదలందరికీ ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కున్‌రెడ్డి నాగిరెడ్డి, చిన్నపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు అవుతా సైదులు, కొండేటి శ్రీను, సీనియర్ నాయకులు, కత్తి లింగారెడ్డి, కత్తి శ్రీనివాసరెడ్డి, దైద శ్రీను, కుర్ర శంకర్ నాయక్, కందుకూరు కోటేష్, నాయకులు దైద జానకమ్మ, ధనమ్మ, కొప్పు, వెంకన్న, గోగుల ఇదయ్య, నల్లబోతు సోమయ్య, వేములకొండ పుల్లయ్య, రవినాయక్, పొదిల వెంకన్న, దూరపల్లి మల్లయ్య, తదితరులున్నారు.

నిస్వార్థంగా రోగులకు వైద్య సేవలు అందించాలి

- రోగులతో దురుసుగా వ్యవహరిస్తే కఠిన చర్యలు
- ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే కంచర్ల
- వైద్య సిబ్బందికి పలు సూచనలు

నవతెలంగాణ-నల్లగొండ



ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నిస్వార్థంగా రోగులకు వైద్య సేవలందించాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని జిల్లా కేంద్ర ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని తనిఖీ చేసి వార్డులన్నీ కలియతిరిగి ఆస్పత్రి సిబ్బందికి ఎమ్మెల్యే సూచనలిచ్చారు.మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లెవెల్‌లో రోగులకు వైద్య సేవలుఅందించాలన్నారు. ఆస్పత్రిలో త్వరలో 700 పడకల ఏర్పాటు చేస్తామని, అందుకోసం ప్రపోసల్ సిద్ధం చేసినట్టు చెప్పారు.ఆస్పత్రిలో వైద్యులు రోగులకు సేవలు అందించడంలో నిస్వార్థంగా వ్యవహరించాలని, ఫ్రెండ్లీగా ఉండాలని, ఎవరితో దురుసుగా వ్యవహరించ కూడదని కోరారు. ప్రభుత్వ ఆస్పత్రిలో సేవలను విస్తృత పరుస్తూనే ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా వ్యవహరించాలన్నారు. ఆసుపత్రిలో కావలసిన వసతులను తనవంతుగా సమకూర్చడంతో పాటు రావలసిన పరికరాలు యంత్రాలతో పాటు సదుపాయాలను కూడా మరింత మెరుగుపరుస్తామన్నారు. ఆస్పత్రిలో శానిటేషన్ మరింత మెరుగు చేయాలని స్థానికంగా ఉన్న కాంట్రాక్టర్లకు సూచించారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది జరిగిన సహించేది లేదన్నారు. అనంతరం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లచ్చునాయక్‌తో పలు అంశాలను చర్చించారు. చిల్డ్రన్స్ వార్డు ఆపరేషన్ థియేటర్‌ను ప్రత్యేకంగా పరిశీలించారు. ఎప్పటికప్పుడు వార్డులు శుభ్రం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, కనగల్ ఎంపీపీ కరీం పాషా, వంగాల సహదేవరెడ్డి, కౌన్సిలర్ వట్టిపల్లి శ్రీనివాస్, ఎర్రమాద వెంకట్‌రెడ్డి, సర్పంచ్ రామ లచ్చయ్య, మండల, పట్టణ నాయకులు, ఆస్పత్రి డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

హాజరు పట్టికలో లోపాలు సరిచేయాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. సలీమ్

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్



మున్సిపల్ కార్మికుల బయోమెట్రిక్ విషయంలో జరిగిన లోపాల కారణంగా డ్యూటీలు చేసిన వేతనాలు కటింగ్ అయినందున సరిచేసి వేతనాలు వెంటనే ఇప్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ. సలీమ్ డిమాండ్ చేశారు. శనివారం ఉదయం 5 గంటలకు మున్సిపల్ ఆఫీసు ముందు మెరుపు సమ్మె చేసి ధర్నా కొనసాగించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ నల్లగొండ మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులు, ట్రాక్టర్ డ్రైవర్లు, బిల్ కలెక్టర్లు, వాటర్ సప్లై, ఎలక్ట్రిషన్, జవాన్లు తదితర విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ద్వారా కార్మికుల వేతనాల నుండి రూ.5వేల నుండి రూ.6వేలు వరకు కట్టింగ్ చేశారని ఆరోపించారు. పండుగ సమయంలో, ఆదివారంలో కూడా పనిచేశారు. వేలిముద్ర వేసే సమయంలో జరిగిన లోపాల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమయానికి తంబు మిషన్ తీసుకురాక పోవడంతో, ఆదివారం, సెలవు దినంలో పనిచేసిన సందర్భంలో మరొకసారి పని దినములలో సెలవు తీసుకుంటే అది గైరాజర్ అయినట్టు చూపిస్తుందని పేర్కొన్నారు. విషయంపై గతంలోనే ఆఫీస్ ముందు ధర్నా చేసి అసిస్టెంట్ కమిషనర్‌కు సంబంధిత అధికారులకు రాతపూర్వకంగా విన్నవించిన ఆ లోపం కొనసాగిందని తెలిపారు. హాజరు పట్టికలో జరిగిన లోపాలపై వెంటనే విచారించి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 2021 పీఆర్‌సీ బకాయిలు గతంలో హామీ ఇచ్చిన ప్రకారం సంక్రాంతి పండుగకు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, యూనియన్ జిల్లా కార్యదర్శి జక్కల రవికుమార్, మొయినుద్దీన్, శేఖర్, పట్టణ కార్యదర్శి పెరికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్ల సంజీవ, మహిళా కన్వీనర్ పెరిక అంజమ్మ, ఏర్పుల శ్రావణ్ కుమార్, మాచర్ల సైదులు, నాగుల కరుణ, కత్తుల కృష్ణవేణి, రమేష్, ఎర్ర శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తాం

- సుధా బ్యాంక్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఖాతాదారులకు మెరుగైన సేవలందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని సుధాకర్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ అన్నారు. శనివారం స్థానిక విజయగార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనతికాలంలోనే ఖాతాదారులను నమ్మకాన్ని చేరుకున్నట్టు తెలిపారు. ఎంతో నమ్మకంతో అన్ని వర్గాల ప్రజలు తమ బ్యాంకులో ఖాతా తీరుస్తున్నారని, అత్యుత్తమ సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. చిరు వ్యాపారులకు, కుల వృత్తిదారులకు స్వల్పకాలిక రుణాలు అందించి వారికి ఆర్థికంగా భరోసా అందిస్తున్నామన్నారు. చిన్న, పెద్ద పరిశ్రమలకు రుణాలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. బ్యాంకు లావాదేవీల్లో ఖాతాదారులకు ఇబ్బందులు కలగకుండా సేవలందిస్తున్నామని చెప్పారు. బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులకు క్షణాల్లో వారి పని చేసి పెడుతున్నామన్నారు. ఖాతాదారులే దేవుళ్ళుగా భావించి వారికి సేవలు అందిస్తున్నామని చెప్పారు. ఇంటి నుండి కాలు కదపకుండా అన్ని బ్యాంకింగ్ సౌకర్యాలు ఎప్పుడంటే అప్పుడే సేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆన్లైన్ సేవలు కూడా అందుబాటులోకి తెచ్చామని, ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, అసోసియేషన్ అధ్యక్షులు గౌరి శ్రీనివాస్, మున్నూరుకాపు సంఘం పట్టణ కన్వీనర్ కంచి సత్యనారాయణ, బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ నంద్యాల రాజేష్, సీనియర్ ఆఫీసర్ ఏఎస్. రాజు. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నల్లగొండ



ఎన్‌హెచ్ 65 పామునిగుండ్ల నుండి నల్లగొండ అద్దంకి బైపాస్ రోడ్డు వరకు డబ్బులు రోడ్డు నిర్మాణం చేయాలని కోరుతూ పిట్టంపల్లి నుండి జిల్లా కలెక్టరేట్ వరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జనవరి 9న పాదయాత్ర, కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం పట్టణంలోని చంద్రగిరి విలాస్ కాలనీలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల పద్మ మాట్లాడుతూ కట్టంగూర్, నార్కట్‌పల్లి, శాలిగౌరారం మండలాల పరిధిలోని సుమారు 20 గ్రామాల ప్రజలు నల్లగొండ జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి దూర భారం తగ్గడానికి ఉపయోగంగా జాతీయ రహదారి పావన గుండ్ల నుండి నల్లగొండ అద్దంకి బైపాస్ రోడ్డు వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేయాలని, నల్లగొండ పట్టణ పరిధిలో అద్దంకి బైపాస్ నుండి బాధెగూడెం వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అనేక మార్లు ప్రజాప్రతినిధులకు అధికారులకు విన్నవించుకున్న ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, నకిరేకల్, నల్లగొండ రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు స్పందించి, జిల్లా కేంద్రానికి రావడానికి ఉపయోగకరంగా ఉన్న ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించి ప్రజల ప్రాణాలు కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా అధికారులను, ప్రజా ప్రతినిధులను డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నర్సింహ్మా, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, ఊట్కూరు మధుసూదన్‌రెడ్డి, చంద్రయ్య, మధు, వెంకటేశం, నరేష్, యాదయ్య ,తదితరులు పాల్గొన్నారు.


రాష్ట్రస్థాయి పోటీలో విద్యార్థిని ప్రతిభ

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ రాష్ట్రంలో బాల సాహిత్యంలో తొలి ప్రయత్నంగా బాల రచయితలకు నిర్వహించిన బాలల సైన్స్ ఫిక్షన్ కథల పోటీలో మిర్యాలగూడ బాలికోన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని ఆర్. భవ్యశ్రీ ప్రత్యేక బహుమతి సాధించింది. భవ్యశ్రీ రాసిన 'తీరిన బాధ' కథ బహుమతికి ఎంపికైంది. అతి త్వరలో జరగబోయే సభలో ఈ అమ్మాయికి నగదు బహుమతి ఇవ్వనున్నట్లు నిర్వాహకులు వీఆర్. శర్మ, డీ.పద్మావతి, పత్తిపాక ఫౌండేషన్, గరిపెల్లి ట్రస్ట్ వారు తెలిపారు. ఈ సైన్స్ ఫిక్షన్ పోటీలో ఎంపికైన, ఇతర మేలిమి కథలతో త్వరలో బాలల కథల సంకలనం ప్రచురించబోతున్నట్టు కూడా నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా భవ్యశ్రీ మాట్లాడుతూ తనను కథారచనలో ప్రోత్సహిస్తున్న పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని, రచయిత్రి ఉప్పల పద్మకు కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా భవ్యశ్రీని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు రజితమ్మ, ఉపాధ్యాయులు హబీబా, గీత, సుకన్య, రాజు, అలీ, సువర్ణ, గురులక్ష్మి, నిర్మల, హైమావతి తదితరులు అభినందించారు.

తక్కువ ధరకే ఆరోగ్య పరీక్షలు చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ



పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని తక్కువధరలకే ఆరోగ్య పరీక్షలు చేయాలని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రకాశం బజార్‌లో అత్యాధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన న్యూ మెడిక్యూర్ డయాగ్నస్టిక్ సెంటర్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఇతర కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం రాకుండా పట్టణంలో అన్ని రకాల పరీక్షలు నిర్వహించేలా అత్యాధునిక డయాగ్నస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, వట్టిపెల్లి శ్రీనివాస్, ప్రదీప్‌నాయక్, సుశ్రిత గ్రామీణ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు, డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు ఎండీ. ముజీబుద్దిన్, మాజీ కౌన్సిలర్ బాబా తదితరులు పాల్గొన్నారు.

లింగయ్య మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన చిక్కుల లింగయ్య అకాలంగా మృతి చెందారు. శనివారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బచుపల్లి గంగాధర్‌రావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట ఉప సర్పంచ్ చింతల శ్రీను, పిఏసిఎస్ డైరెక్టర్ గోడేటి సైదులు, నాయకులు పోలగోని రాములు, సురేష్, కందికంటి అంజయ్య, షేక్ మునీర్, బీజీఆర్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

'ఎస్‌పీఆర్' విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నకిరేకల్

ఎస్‌టీఎఫ్ నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ పరీక్షల్లో ఎస్పీఆర్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల కరస్పాండెంట్ బీ. కన్నయ్యగౌడ్ తెలిపారు. పాఠశాలకు చెందిన సీహెచ్ వర్షిక, ఏ .దీక్షిత, డీ. చరణ్ సాయిరాం, సిహెచ్ రాకేష్, ఎన్ .వినీత్ చంద్ర, జి. జస్వంత్, కె. సాయినాథ్, టీ. లాస్య గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. వీరితోపాటు మరో 13 మంది ప్రశంస పత్రాలు, షీల్డ్ లు సాధించారన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి, వెజినరీ శ్రీపతి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ సుందరి శివరామకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

9న అత్యవసర సమావేశం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ మున్సిపాలిటీ కార్యాలయంలో ఈ నెల 9న ఉదయం 11 గంటలకు అత్యవసర సమావేశాన్ని మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పాలకవర్గ సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

సంప్రదాయాలు ప్రతిబింబించేలా క్యాలెండర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



బంజారా సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిభంబించేలా బంజారా అఫీషియల్ క్యాలెండర్ రూపొందించబడిందని వన్ టౌన్ ఎస్ఐ భూక్య శ్రీను నాయక్, మాడుగులపల్లి వ్యవసాయ అధికారి ధీరావత్ సైదానాయక్ అన్నారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోని అమరుల స్థూపం వద్ద 2023 సంవత్సరానికి సంబంధించిన బంజారా ఉద్యోగాల సంఘం ఆధ్వర్యంలో రూపొందించబడిన క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరించిపోతున్న సాంప్రదాయాలు క్యాలెండర్ ద్వారా మళ్ళీ పురుడు పోసుకుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వంగాల నిరంజన్‌రెడ్డి, బంజారా ఉద్యోగుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథ నాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రవి నాయక్, లైబ్రేరియన్ బాబు సింగ్‌నాయక్, భీమ్లా నాయక్, మక్లా నాయక్, రవీందర్ నాయక్, శంకర్ నాయక్, సైదా నాయక్,మోతిలాల్ నాయక్, సేవ్య నాయక్, యాదవ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి చేగోండి మురళి యాదవ్, సామాజిక తెలంగాణ ప్రధాన కార్యదర్శి దాసరాజు జయరాజు బంజారా సంఘం నాయకులు వెంకటేశ్వర్లు నాయక్ సైదా నాయక్ బాలాజీ నాయక్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే నేటి తరానికి దిక్సూచి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

సావిత్రిబాయి పూలే నేటి తరానికి దిక్సూచి అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి పేర్కొన్నారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో శనివారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అక్కెనపల్లిలో ఆ కాంప్లెక్స్ పరిధిలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయురాలను శాలువా మెమొంటోలతో సన్మానించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి వైద్యులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాశయ్య, జిల్లా కోశాధికారి నర్ర శేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఎస్. భాను ప్రకాష్, ప్రధాన కార్యదర్శి కే.వెంకన్న, ఉపాధ్యక్షులు ఆదినారాయణ, కోశాధికారి నర్ర రవీందర్ రెడ్డి, మండల కార్యదర్శులు పూస నరసింహ, ఆంజనేయులు, ప్రతాప్ రెడ్డి, కాంప్లెక్స్ పరిధిలోని మహిళ ఉపాధ్యాయులు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విధిగా పోషకాహారం తీసుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గర్భిణులు, బాలింతలు విధిగా పోషకాహారం తీసుకోవాలని నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి అన్నారు. పట్టణ పరిధిలోని 17 వ వార్డు ఆర్జాలబావిలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పౌష్టికాహారం పై గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించారు. మున్సిపల్ చైర్మెన్ వెంట 27వ వార్డు కౌన్సిలర్ వట్టిపల్లి శ్రీనివాస్, మేకల యాదన్న యాదవ్ తదితరులు ఉన్నారు.

హత్య కేసులో నిందితుడు అరెస్టు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల ఒకటో తారీకు రాత్రి తడక మల్ల గ్రామంలో జరిగిన హత్య కేసులో నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పర్చినట్లు రూరల్ సీఐ ముత్తినేని సత్యనారాయణ తెలిపారు. మద్యం మత్తులో తడకమళ్ళ గ్రామానికి చెందిన జంగాల సుధాకర్‌తో గొడవపడి ఐరన్ పైపుతో దాడి చేసి కొట్టి హత్య చేసిన కేసులో నిందితుడైన తక్కెలపాడు గ్రామానికి చెందిన చిటికెల మల్సూరుని అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చినట్లు తెలిపారు. అతని వద్ద నుండి హత్యకు ఉపయోగించిన ఐరన్ పైపును స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితుడిని పద్నాలుగు రోజులు రిమాండ్ తరలించినట్లు పేర్కొన్నారు.


డీటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్

డీటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను, డైరీని శనివారం ఆ సంఘం జోనల్ శాఖ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగా సమస్యల మీద నిరంతరం పోరాడుతున్న డిటిఎఫ్ కు తన సహకారం సంఘానికి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలోరాష్ట్ర బీసీ ఫైనాన్స్ కమిషన్ మాజీ చైర్మన్ పూజ ర్ల శంబయ్య డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బి వెంకటేశం, జిల్లా పూర్వ అధ్యక్షుడు విద్యాసాగర్ రెడ్డి, నకిరేకల్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ కే యాకూబ్ అలీ, భూపాల్ శాలిగౌరారం మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు సైదులు జోనల్ శాఖ బాధ్యులు నరసింహ చారి గోపాల్ మహేశ్వర్ జనార్దన్ రెడ్డి నగేష్ అంజయ్య మల్లికార్జున్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయంఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

నవతెలంగాణ-నకిరేకల్



యువత స్వయం ఉపాధితో ఆర్థిక పరిపుష్టి సాధించాలని టీపీసీసీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పేర్కొన్నారు. శనివారం నకిరేకల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అఖిల్ హెయిర్ సెలూన్ దుకాణాన్ని ప్రారంభించి మాట్లాడారు. యువత తల్లిదండ్రుల మీద ఆధారపడకుండా ప్రభుత్వాలు ఏదో చేస్తాయని ఆశపడకుండా తమకు నచ్చిన రంగంలో స్వయం ఉపాధి పొందాలన్నారు. షాపు యజమాని జంపాల క్రాంతికుమార్, నెలపట్ల యాదగిరి , గడ్డం నగేష్, గడ్డం కృష్ణ, మేడిపల్లి శ్రీను, నెలపట్ల మురళి, ఎండీ.యూసుఫ్, చెనగోని రాజశేఖర్, నర్సింగ్ మహేష్, వంటెపాక సతీష్, వంటెపాక నక్షత్, నాగరాజు, శ్రవణ్, దైద సురేష్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

అక్కెనపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారిగా శ్రీనివాస్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోనిఅక్కనపెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా బీ.శ్రీనివాస్ శనివారం బాధ్యతలు తీసుకున్నారు. మునుగోడులోని పీహెచ్‌సీలో పనిచేస్తూ ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు.

'కంటి వెలుగు'కు పూర్తి ఏర్పాట్లు చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఈనెల 18 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించి నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణచారి సంబంధిత మున్సిపల్ అధికారులను, సిబ్బందిని ఆదేశించారు. శనివారం మున్సిపల్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ మున్సిపాలిటీలో గల 48 వార్డులలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, ఒక్కొక్క వార్డులో 10 రోజులపాటు కార్యక్రమ నిర్వహణ ఉంటుందని తెలిపారు. కంటి పరీక్షలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, మరుగుదొడ్లు, టెంట్లు, విద్యుత్ సౌకర్యం, కుర్చీలు, బల్లాలు విధిగా ఏర్పాటు చేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. అంతేకాకుండా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒకరు కంటి పరీక్షలు చేయించుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, మెప్మా, సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పోలీస్ అరెస్ట్

నవతెలంగాణ-మిర్యాలగూడ

పోలీస్‌నంటూ పలువురిని బెదిరించడంతో పాటు బుల్లెట్ బైక్ ఎత్తుకెళ్లిన నకిలీ పోలీస్‌ని శనివారం మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. టూ టౌన్ సీఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని సీతారాంపురం కాలనీకి చెందిన దాసరి రాజు 2022 జనవరిలో పాములూరు వద్ద తాను క్రైమ్ పోలీసునని బెదిరించి బుల్లెట్ వాహనం తీసుకోవడంతో పాటు రెండేండ్ల క్రితం వాడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గేదెలను అపహరించిన కేసులో నిందితుడు. అంతే కాకుండా చందాల తిరుపతి అనే వ్యక్తిని పోలీస్ పేరుతో నమ్మించి బాకీ సొమ్ము వసూలు చేస్తానని ఐదు వేలు నగదు తీసుకుని మోసగించిన కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అప్పటి నుంచి పరారీలో ఉన్న నిందితుడు శనివారం వాహన తనిఖీల్లో పట్టుబడగా కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. నిందితుని వద్ద సెల్ ఫోన్, ఆలివ్ గ్రీన్ ఫుల్ షర్ట్, నకిలీ పోలీస్ ఐడి కార్డ్, జంగిల్ ప్యాచ్ యూని ఫామ్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసు దర్యాప్తులో పాల్గొన్న మిర్యాలగూడ టు టౌన్ సీఐ ఎస్.సురేష్, ఎస్సై ఎస్. కృష్ణయ్య, హెడ్ కానిస్టేబుల్ పి.వెంకటేశ్వర్లు, షేక్ గఫార్, పి.సిలు ఎం. రామకృష్ణ, డి. నాగేశ్వర రావు లను మిర్యాలగూడ డీఎస్పి వై.వెంకటేశ్వరరావు అభినందించారు.

మన ఊరు-మనబడి పనులు నాణ్యతగా చేయాలి

- విద్యాశాఖ రాష్ట్ర అదనపు సంచాలకులు రమణకుమార్
- తొలిమెట్టు నాణ్యతా ప్రమాణాలు పరిశీలన

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మన ఊరు మనబడి పనులు నాణ్యతగా వేగవంతం చేయాలని విద్యాశాఖ రాష్ట్ర అదనపు సంచాలకులు రమణ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కట్‌పల్లి ఎల్లారెడ్డిగూడెంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మన ఊరు మనబడి పనులను జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి, పంచాయతీరాజ్ ఈఈ తిరుపతయ్యతో కలిసి ఆయన పరిశీలించారు., జరుగుతున్న పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. పనుల్లో జరుగుతున్న జాప్యాన్ని గుర్తించి అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన చెప్పారు. సిమెంట్ పనులు పూర్తిస్థాయిలో పూర్తయిన తర్వాతనే పెయింటింగ్ వర్క్ చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. అధికారులు, కాంట్రాక్టుల సమన్వయ లోపంతో నాణ్యతా లోపం మన ఊరు మనబడి పనులు చేస్తున్న క్రమంలో కాంట్రాక్టర్ల అధికారుల మధ్య సమన్వయ లోపంతోనే పనులు, నత్త నడకన సాగుతున్నాయని అధికారులు, కాంట్రాక్టర్లతో విద్యాశాఖ డైరెక్టర్ రమణ కుమార్ ఏర్పాటు చేసిన సమావేశంలో బయటపడింది. మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో సమావేశం నిర్వహించారు. పనులలో జరుగుతున్న జాప్యం పై చర్చించారు. పనులు జరుగుతున్న జాప్యాన్ని గుర్తించి త్వరితగదన పనులు పూర్తి చేసే విధంగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.

తొలిమెట్టు నాణ్యత ప్రమాణాలు పరిశీలన : రాష్ట్రంలో అమలవుతున్న తొలిమెట్టు కార్యక్రమంపై విద్యార్థులతో పాఠ్యాభ్యాసాలపై అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నార్కట్‌పల్లి నందు మధ్యాహ్న భోజనం పరిశీలించడం జరిగినది. ఈ కార్యక్రమంలో టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ శైలజ, పంచాయతి రాజ్ డీఈ టీ. విష్ణువర్ధన్‌రావు, మండల విద్యాధికారి కూకుట్ల నరసింహ, పంచాయతి రాజ్ ఏఈ పీ. మోహన్, ఏఈ వెంకట నరసయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవిత, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంకట్ రెడ్డి, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎల్లారెడ్డిగూడెం, ఏ. వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

గర్భిణులకు సహజకాన్పులపై అవగాహన

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శనివారం గర్భిణులకు సహజకాన్పులపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి మల్లెలవందన మాట్లాడుతూ ప్రభుత్వాస్పత్రుల్లో సహజంగా కాన్పు అయ్యేవిధంగా చేయాల్సిన వ్యాయామంపై అవగాహన కల్పించారు.ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, ప్రసవం జరిగితే పారితోషికం కూడా అందుతుందన్నారు.కేసీఆర్ కిట్టు, ఆడబిడ్డ పుడితే



రూ.13వేలు, మగ బిడ్డకు రూ.12 వేలను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బిచ్చునాయక్, సూపర్‌వైజరు రామచంద్ర, స్వరూపకుమారి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

3

ఆదివారం 08 జనవరి 2023

ఓపెన్ అడ్మిషన్లకు చివరి అవకాశం

నవతెలంగాణ-నేరేడుచర్ల

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(TOSS)ఆధ్వర్యంలో ఓపెన్ టెన్త్,ఇంటర్ అడ్మిషన్లు నేరేడుచెర్ల ఉన్నత పాఠశాలలో స్వీకరిస్తున్నామని పాఠశాల కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు,సహాయ కో-ఆర్డినేటర్ నర్సింహారావు తెలిపారు.పదో తరగతి లోపు చదువును మధ్యలో మానేసిన వారు రికార్డు సీటు,ఆధార్ కార్డు, పాస్‌ఫొటోలతో అడ్మిషన్లు పొందవచ్చని పేర్కొన్నారు. ఇంటర్ అడ్మిషన్ పొందేవారు పదో తరగతి మెమో,టీసీ,ఆధార్‌కార్డ్,ఫొటోలతో అడ్మిషన్ పొందాలని సూచించారు.చివరి అవకాశంగా నవంబర్ 13-01-2023 లోపు నేరేడుచెర్ల ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని కోరారు.వివరాలకు 9703238224, 9866974317 సంప్రదించాలని కోరారు.

ఎరుకల శ్రీశైలం మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లునాగార్జునరెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు ఎరుకల శ్రీశైలం మృతి ఆ పార్టీకి తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు.శనివారం మండలపరిధిలోని ఏపూరు గ్రామంలో గుండెపోటుతో మరణించిన పార్టీ నాయకులు ఎరుకల శ్రీశైలం (50) మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపూరు గ్రామంలో పార్టీ బలోపేతానికి ఎరుకల శ్రీశైలం కుటుంబం చేసిన కృషి మరువలేనిదన్నారు.తన ముగ్గురి కొడుకులను పార్టీ కార్యకర్తలుగా తీర్చిదిద్దడంలో శ్రీశైలం ముఖ్యమైన పాత్ర



పోషించారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు,మట్టిపెల్లి సైదులు, కందాల శంకర్‌రెడ్డి, జిల్లాపల్లి నర్సింహారావు, వీరబోయిన రవి, మండల కార్యదర్శి అవిరే అప్పయ్య, డీవైఎఫ్ఐ నాయకులు సానబోయిన ఉపేందర్, వ్యవసాయకార్మికసంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, నాయకులు బోయిళ్ళ సాంబయ్య,గీతకార్మిక సంఘం మండల నాయకులు బెల్లంకొండ ఇస్తారి, సీనియర్ నాయకులు అబ్బుగాని భిక్షం, గ్రామ నాయకులు నూకల గిరి ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లంలో నైపుణ్యం సాధించాలి

నవతెలంగాణ-చివ్వెంల



పాఠశాల స్థాయి నుండే విద్యార్థులలో ఆంగ్ల భాష నైపుణ్యాన్ని సాధించాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు జి.కళారాణి తెలిపారు.శనివారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోషియేషన్(ఎల్టా)ఆధ్వర్యంలో 8,9 వ తరగతి విద్యార్థులకు స్పెల్ విజర్డ్, స్టోరీ టెల్లింగ్ విభాగాల్లో మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి పోటీలను ప్రారంభించి మాట్లాడారు.అంతర్జాతీయ భాష అయిన ఇంగ్లీష్ భాష పట్ల విద్యార్థులు పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని ఆంగ్లంలో మాట్లాడే నైపుణ్యాలను కల్పించడం కోసం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్లు చేస్తున్న కృషి గొప్పదని అమె కొనియాడారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన నలుగురు విద్యార్థులను జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక చేసి ప్రశంసాపత్రాలతో పాటు ఇంగ్లీష్ డిక్షనరీలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్ యామ రమేష్,ఎల్టా జిల్లా ప్రధాన కార్యదర్శి పబ్బతి వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్ దేగలకృష్ణ, కవిత, ఉపాధ్యాయులు గొడితాల వెంకటేశ్వర్లు,చెరుకు శ్రీను, చల్లా వెంకటేశ్వర్లు, బాణాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయానికి బీరువా,స్టడీ చైర్స్ బహూకరణ

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని జాజిరెడ్డిగూడెం శాఖ గ్రంథాలయానికి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు కోటమర్తి వీరన్న తన తండ్రి కోటమర్తి భిక్షమయ్య జ్ఞాపకార్థం మరో ఉపాధ్యాయులు వెంకన్న తండ్రి నల్లగంటి సత్తయ్య బీరువా, స్టడీ చైర్స్‌ను బహూకరించారు.చైర్స్ నల్లగంటి సత్తయ్య బహూకరించారు.ఈకార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శ్రీనివాస్, వెంకన్న, సోమయ్య పాఠకులు బండారు నవీన్,నర్సింగ విజయ్, కోటమర్తి వెంకన్న పాల్గొన్నారు.



ముంబాయి ఫొటో ఎగ్జిబిషన్‌లో శ్రీనివాస్‌గౌడ్‌కు అవార్డు అందజేత

నవతెలంగాణ-సూర్యాపేట

ఫొటోగ్రఫీరంగంలో సేవలు అందిస్తున్నందుకు సూర్యాపేటకు చెందిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావర్తి



శ్రీనివాస్‌గౌడ్‌కు ఆలిండియా అసోసియేషన్ వారు అవార్డు అందజేశారు.ఈ నెల 5,6,7 తేదీలలో ఫొటోఫేర్ ఎగ్జిబిషన్ కార్యక్రమం ముంబయిలో జరిగినది.కార్యక్రమానికి హెచ్‌పీ ఇండిగో సంస్థకు చెందిన మూర్తిని తెలంగాణ రాష్ట్ర కమిటీని ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్, ఫొటో టెక్ సీఈఓ అభిమన్యురెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వీరేంద్రబాబు, కర్ణాటక రాష్ట్ర అధ్యక్షులు పరమేష్, తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు శివ, గోవా అధ్యక్షులు సవాస్కర్, భూపాల్, ఓం ప్రకాష్, జూలూరు మధు, శరత్,సాగర్, పురుషోత్తం పాల్గొన్నారు.

అన్నపూర్ణ భోజన పథకం ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నపూర్ణ భోజన పథకం హుజూర్‌నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేయాలని డీఎస్ఆర్ ట్రస్ట్ చైర్మెన్ దగ్గుబాటి బాబురావు అన్నారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడారు. ఈ క్యాంటీన్ ఏర్పాటు చేయడం వల్ల పేదలు, అనాధలు రోడ్లపై నివసించే వారికి, వృద్ధులు, వికలాంగులకు తినడానికి ఒక పూట భోజనం లభిస్తుందన్నారు. అంతే కాకుండా ప్రతినిత్యం వివిధ పనులపై హుజూర్‌నగర్ వచ్చే వారికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే



శానంపూడి సైదిరెడ్డి చొరువ తీసుకొని ఈ క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు కోలపూడి కళ్యాణ్, మామిడి అశోక్, దగ్గుపాటి కవిత, పొదిల తిరుపతమ్మ, కే. అమోస్, ప్రశాంత్, మామిడి సామెల్, బాయమ్మ పీవీఆర్ టైలర్ తదితరులు పాల్గొన్నారు.

ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా అవార్డు గ్రహీత రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



నెల రోజుల క్రితం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు కేవలం 22 రోజుల్లో 3700 కిలోమీటర్లు సైకిల్ యాత్ర పూర్తి చేసిన బొబ్బ రవీందర్‌రెడ్డి ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా అవార్డు గ్రహీత కావడం అభినందనీయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు.హైదరాబాదులో మొదలుపెట్టి సూర్యాపేట మీదుగా 7000 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేస్తూ వెళ్తున్న బొబ్బ రవీందర్‌రెడ్డిని శనివారం స్థానిక కొత్త బస్టాండ్ దగ్గర ఆయన పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యువత ఫోన్ కంప్యూటర్ వ్యామోహంలో పడి అనారోగ్య బారిన పడకుండా యువతలో చైతన్యం రాబట్టడం కోసం తన చిన్ననాటి మిత్రుడు రవీందర్‌రెడ్డి సైకిల్‌యాత్ర చేయడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు షఫీఉల్లా, గట్టు శ్రీనివాస్, ధరావత్ వెంకన్న, స్వామినాయుడు, ఫరూక్, పిల్లల రమేష్‌నాయుడు, శ్రీకాంత్, సిద్దు, దేవేందర్, ధర్మ ఉపేందర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

యానాలనర్సయ్య ఆరో వర్ధంతి

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలం పరిధిలోని వెలిదండ గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు యానాల నరసయ్య 6వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు ఎస్‌కే.యాకూబ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో సీతారామయ్యకి ప్రధాన అనుచరుడిగా, వెలిదండ పార్టీ నిర్మాణంలో కీలక భూమిక పోషించి గ్రామశాఖ కార్యదర్శిగా 40 సంవత్సరాలు పని చేసి నిరంతరం ప్రజా ఉద్యమాల్లో పనిచేసిన నాయకులు నరసయ్య అని ఆయనసేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ములకలపల్లి రాములు, మండల కమిటీ సభ్యులు రాచమల్ల రామస్వామి, తుమ్మల సైదులు, యానాల సోమయ్య మహబూబ్, దోసపాటి బిక్షం బోయిల్ల అర్జున్, మీసాల మట్టయ్య, వెంకటేశ్వర్లు, మట్టయ్య, యానాల సుశీల, గ్రామ కార్యదర్శి దేవమాణిక్యం, ములకలపల్లి కాశయ్య, యానాల బిక్షం, వీరయ్య, కేవీపీఎస్ నాయకులు సైదులు, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు చిన్న సైదులు, రామారావు, దోసపాటి బిక్షం తదితరులు పాల్గొన్నారు.



మణికంఠ రైస్ మిల్లులో హరితహారం

- జిల్లావ్యాప్తంగా అన్ని రైస్‌మిల్లులలో మొక్కలు నాటాలి
- అదనపు కలెక్టర్ మోహన్‌రావు

నవతెలంగాణ-సూర్యాపేట

సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా అన్ని రైస్‌మిల్లులలో మొక్కలు నాటనున్నట్టు అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు తెలిపారు. శనివారం బీబీగూడెంలోని మణికంఠ రైస్‌మిల్లులో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతలు తీసుకోవాలన్నారు.విరివిగా మొక్కలు నాటడం ద్వారా వాయుకాలుష్యం తగ్గి మానవ మనుగడకు ఉపయోగపడతాయన్నారు.రానున్న తరానికి స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించాలంటే విరివిగా మొక్కలు నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ డీఎం రాంపతినాయక్, డీఎస్ఓ ఇన్‌చార్జి పుల్లయ్య,డీటీసీఎస్ నాగలక్ష్మి, ఆర్ఐ హసన్ మహమ్మద్, రైస్‌మిల్ నిర్వాహకులు చల్ల అశ్విన్‌కుమార్, మేకపోతుల సతీష్, లక్ష్మీ, మధు, సిబ్బంది పాల్గొన్నారు.

బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేకవిధానాలపై పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లునాగార్జునరెడ్డి అన్నారు.మండలంలోని జలాలపురం గ్రామంలో శనివారం ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను, ఇండ్లస్థలాలు, పార్టీ కార్యాలయం స్థలాన్ని పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు,



బుర్రశ్రీను, మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, పల్లా సుదర్శన్, మిట్టపల్లి లక్ష్మీ, సోమయ్య, గ్రామ శాఖ కార్యదర్శి ఆవుల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి కోటగిరి వెంకటనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో అల్యూమినియం వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అనేక రంగాలకు సంబంధించిన ప్రజలకు, కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తున్నా నేటికీ అల్యూమినియం కార్మికులకు అందడం లేదన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనాలు పెంచుకోవాల్సిన అవసరం ఉందని, కార్మికులకు నూతన వేతన ఒప్పంద ప్రకారం కనీస వేతనం రూ.25 వేలు ఇవ్వాలని, పీఎఫ్ ఈఎస్ఐ బోనస్ సంవత్సరంలో ఒక నెల బోనస్ ఇవ్వాలని ఫ్యాక్టరీ యజమానంతో చర్చించడం జరిగిందని తెలిపారు. దేశంలో రాష్ట్రంలో అనేక కష్టాలకు నష్టాలకు ఓర్చుకొని సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసే ఆలోచనను కేంద్ర ప్రభుత్వం వెనక్కు తీసుకోవాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా వివిధ రంగాల కార్మికులను చైతన్యం చేసి ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో సిఐటియు ముందుండి పోరాటం చేస్తుందని ఈ పోరాటాల్లో కార్మికులు కలిసి రావాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కార్యదర్శిగా శేషు, అధ్యక్షులుగా ప్రసాద్, ఉపాధ్యక్షులుగా లింగమూర్తి, మహేష్, సహాయ కార్యదర్శిగా దుర్గ భాస్కర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎం. ముత్యాలు, గౌరవ అధ్యక్షులు కోటగిరి వెంకటనారాయణ, సలహాదారులుగా నారదాసు శ్రీనివాస్‌తో పాటు పదిమంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎం. ముత్యాలు, శ్రీనివాస్, నారదాసు శ్రీనివాస్, ప్రసాద్, శేషు, షేక్ జానీ, దుర్గ, విజయ, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేసిన కార్యకర్తలకు ధన్యవాదాలు



నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్నగర్ పట్టణంలో శుక్రవారం నిర్వహించిన బహిరంగ సభను విజయవంతం చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలకు, అభిమానులకు ప్రజాప్రతినిధులకు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. దేశం అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్ పార్టీ వల్లనే సాధ్యమన్నారు. ఇతర రాష్ట్రాలలో అని ప్రజాప్రతినిధులు తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను తెలంగాణకు వచ్చి తెలుసుకొని పోతున్నారన్నారని తెలిపారు. బీజేపీ పాలిత ప్రాంత రాష్ట్రాలలో కూడా తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల అమలు జరగటం లేదన్నారు. ఇతర రాష్ట్రాల ప్రజాప్రతినిధులు, తెలంగాణకు వచ్చి ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి పోతున్నారని తెలిపారు. నిన్న జరిగిన సభ సందర్భంగా 125 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు జరిగాయి. హుజూర్‌నగర్ నియోజకవర్గ అభివృద్ధికి మరో వంద కోట్లు రానున్నాయన్నారు. ఎంపీ ఉత్తమ్ కుమార్‌రెడ్డిని సొంత పార్టీ కార్యకర్తలే నమ్మడం లేదని, అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్, గరిడేపల్లి మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్, షంబిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిపనులపై క్యాలెండర్ తీయడం హర్షణీయం

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో చేసిన అభివృద్ధి పనులపై నూతన సంవత్సర క్యాలెండర్‌ను తీయడం హర్షణీయమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ కళ్ళెపెల్లి మహేశ్వరి దశరథ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.తన హయాంలో జరిగిన వివిధ రకాల అభివృద్ధి పనులపై చిత్రాలతో క్యాలెండర్ రూపొందించిన తీరు అద్భుతంగా ఉందని కొనియాడారు.క్యాలెండర్ రూపంలో అభివృద్ధి పనులు మరింతగా ప్రజల దగ్గరకు చేరవవుతాయన్నారు.ఈ సందర్భంగా మహేశ్వరిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు సవరాల సత్యనారాయణ,నాయకులు రేణుబాబు,జానీ,సయ్యద్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.





పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత

నవతెలంగాణ-సూర్యాపేట

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని, అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని గ్రీన్‌క్లబ్ ట్రస్ట్ ఈసీ సభ్యులు, సుధాకర్ పీవీసీ మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ అన్నారు.గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2023 ఇకో క్యాలెండర్‌ను శనివారం స్థానిక ట్రస్ట్ ఆఫీస్‌లో ఆవిష్కరించిన తర్వాత ఆయన మాట్లాడారు.గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆరేండ్లుగా పర్యావరణ పరిరక్షణ కోసం సెలవు దినాలతో పాటు పర్యావరణ దినోత్సవాలు ప్రాముఖ్యతను కూడా క్యాలెండర్ ద్వారా ప్రజలకు తెలియపరచడం చాలా గొప్ప విషయమని వివరించారు.ఈ కార్యక్రమంలో సలహాదారు జె.శశిధర్,అధ్యక్షుడు ముప్పారపు నరేందర్‌కుమార్, జాయింట్ సెక్రెటరీ డాక్టర్ తోటకిరణ్, కోశాధికారి ఉప్పలశ్రవణ్, ఉపాధ్యక్షులు బహురోజు ఉపేంద్రాచారి, గండూరి కృపాకర్, బంధు శ్రీధర్, ఈసీ సభ్యులు వనమా వెంకటేశ్వర్లు, ముప్పారపు నాగేశ్వరరావు, గుండా కిరణ్, పాలవెల్లి రమేష్, అనంతుల సువర్ణ లక్ష్మి, సోమ హేమమాలిని, డా. శిరీష, నల్లపాటి మమత, యామరజిని, గెల్లి అంజన్ ప్రసాద్, దారం శ్రీనివాస్,నల్లపాటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లభాషపై పట్టుతో అత్యున్నత శిఖరాలకు చేరొచ్చు

నవతెలంగాణ-గరిడేపల్లి

ఆంగ్ల భాషపై పట్టు, భావ వ్యక్తీకరణ నైపుణ్యాల ద్వారా విద్యార్థులు అత్యున్నత శిఖరాలకు చేరుకోవచ్చని గరిడేపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సత్యనారాయణరెడ్డి అన్నారు. శనివారం ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలోజరిగిన ఇంగ్లీష్ భాషలో స్పెల్లింగ్ విజార్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలలో మండల స్థాయిలో గెలుపొంది, జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ ఫోరం గరిడేపల్లి కోఆర్డినేటర్లు కేవీ.సత్యనారాయణ, జీ.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచ భాషగా ఆంగ్ల భాష ప్రాచుర్యం పొందుతున్న తరుణంలో అవకాశాలు అందిపుచ్చుకునేందుకు ఆంగ్లభాష నైపుణ్యాలు కీలకంగా మారాయని తెలిపారు. స్టోరీ టెల్లింగ్ విభాగంలో వెలిదండ జెడ్పీహెచ్ఎస్‌కు చెందిన వీ. శ్రావ్య, సిహెచ్ హంసిని, స్పెల్ విజార్డ్‌లో గరిడేపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన యామిని, కస్తూర్బా పాఠశాలకు చెందిన దీపిక జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో వనం వెంకటేశ్వర్లు, సైదమ్మ, రవీందర్ రెడ్డి, రాజమహేందర్, బుచ్చిరెడ్డి, సాయిలు, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మికులకు విద్యా బోధన

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలపరిధిలోని పాత సూర్యాపేట శివార్లలో ఇటుకలు తయారు చేయుటకు రెండు నెలల కింద ఒరిస్సా రాష్ట్రం నుండి 50 కుటుంబాలు వలస వచ్చాయి.తల్లిదండ్రులతోపాటు పిల్లలు ఇటుకల పని చేస్తున్నారు.ఇందులో 5 నుండి 18 సంవత్సరాలలో పిల్లలు 40 మంది ఉండగా శనివారం వీరికి చదువు లేదని ఎంవీఎఫ్ ఆధ్వర్యంలో బట్టి యజమానితో మాట్లాడారు.ఒరిస్సా పిల్లలు కాబట్టి వాళ్లకి హిందీ భాషలో విద్యానందించేందుకు. పాత సూర్యాపేట నెమ్మికల్ పాఠశాలల ఉపాధ్యాయులు పిల్లల దగ్గరకు వెళ్లి వాళ్ళ పేర్ల జాబితాను సేకరించారు. తెలుగు రాదు కాబట్టి ఇటుకబట్టీ ఓనర్‌తో మాట్లాడారు.దీంతో ఓనర్ తానే హిందీ వాలంటీర్‌ను నియమించి చదువు చెప్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం రంగాచారి, పాత సూర్యాపేట జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం ప్రకాష్, ఫౌండేషన్ మండల ఇన్‌చార్జి వత్సవాయి లలిత, ఆర్గనైజరు సైదులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

యాదాద్రిభువనగిరి

4

ఆదివారం 08 జనవరి 2023

సమస్యలు పరిష్కరించాలని వినతి

భువనగిరిరూరల్ : ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏఓ నాగేశ్వరాచారికి శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వస్తువుల అభిలాష్ మాట్లాడారు.ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షల్లో అనేక అవకతవకలు జరిగాయని, అభ్యర్థులు అనేక రకాలుగా మానసిక వేదనకు గురవుతున్నారన్నారు.ప్రశ్నాపత్రంలో తప్పిదాలు వచ్చాయని దాని ద్వారా లక్షలాది మంది అభ్యర్థుల జీవితాల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయన్నారు.ఈవెంట్స్ దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో పెంచడం జరిగిందన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు కంబాల వెంకటేష్, అనంతులనర్సింహ, కంబాల రాజు, కోల హరీష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు సాయి, బంగారి, విష్ణు లు ఉన్నారు.

ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

ప్రతి మూడు నెలలకోసారి ఈవీఎం గోడౌన్ పరిశీలనలో భాగంగా శనివారం కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలోని ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ పమేలాసత్పతి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి బట్టురామచంద్రయ్య, జిల్లా ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ గిరిధర్, డిప్యూటీ తహసీల్దార్ సురేష్ పాల్గొన్నారు.



రవాణా రంగ కార్మికులకు సంక్షేమఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రవాణారంగ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని నూతన మోటార్ వాహన చట్టం (ఎంవీఏసిటి) -2019 ని సవరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి మొరిగాడి రమేష్ తెలిపారు. శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఆర్టీసీ కార్మిక ఉద్యమంపై ఆంక్షలు ఎత్తివేయాలని, 2023 జనవరి 8న యాదాద్రి భువనగిరి జిల్లాకు వస్తున్న సంఘర్ష యాత్ర చౌరస్తాకు వస్తుందన్నారు.అనంతరం యాదగిరిగుట్ట బస్టాండ్ వద్దకు సంఘర్ష యాత్రకు చేరుకుంటుందని , 11 గంటలకు ఆలేరు పట్టణానికి చేరుకొని మద్దతుగా చౌరస్తా నుండి ఆటో ర్యాలీగా తీసుకొని బస్టాండ్ వద్ద కార్యక్రమం ఉంటుందని తెలిపారు.సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేవిధంగా పోరాటం చేయాలన్నారు.ప్యాగో ఆటోలు,టాటా ఏసీ ట్రాలీ, ట్రాలీ ఆటోలు, డీసీఎంలు,టాటాసుమో మొదలగు వాహనాలకు సంబంధించిన ఓనర్ కం డ్రైవర్లు, గ్రామాల డ్రైవర్లు సంఘర్ష యాత్రను విజయవంతం చేయాలని కోరారు.



ఇచ్చిన హామీలు అమలుచేయాలని మౌనప్రదర్శన

నవతెలంగాణ-చౌటుప్పల్

మునుగోడు ఉపఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్‌చేస్తూ చౌటుప్పల్ నుండి హైద్రాబాద్‌లోని ఇందిరాపార్కు ధర్నా చౌక్ వరకు చేపడుతున్న మౌన ప్రదర్శనతో పాదయాత్రను శనివారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని వలిగొండ చౌరస్తాలోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎమ్‌డి.యూసుఫ్ జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా యూసుఫ్, ఆర్టీసీ జెఏసీ చైర్మెన్ రాజిరెడ్డి మాట్లాడారు. ఈ నెల 7 నుండి 9 వరకు పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఏప్రిల్ 1, 2017, ఏప్రిల్ 1, 2021 నుండి రావాల్సిన రెండు వేతన సవరణలు అమలుచేయాలన్నారు. జనవరి 1,2022 నుండి జులై 1, 2022 రావాల్సిన రెండు డీఏలు ఇచ్చి, ఏరియర్స్ తోపాటు చెల్లించాలన్నారు. సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించాలని, వేదింపులు ఆపాలని, పనిభారం తగ్గించాలని, 2013 వేతన సవరణ బాండ్స్ డబ్బులు చెల్లించాలన్నారు. వెల్ఫేర్ కమిటీని రద్దుచేసి యూనియన్లకు అనుమతించాలని డిమాండ్‌చేశారు. ఈ పాదయాత్రలో 30 మంది కార్మికులు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. పాదయాత్రకు వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐఆర్‌టీడబ్ల్యుఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎమ్‌డి.పాషా, ఎఐటీయుసీ జిల్లా



పాదయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

ప్రధానకార్యదర్శి ఎమ్‌డి.ఇమ్రాన్, నాయకులు బచ్చనగోని గాలయ్య, ఆదిమూలం నందీశ్వర్, పల్లె శేఖర్‌రెడ్డి, పిల్లి శంకర్, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్, కార్మికులు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

అన్ని రంగాలలో ప్రావీణ్యత సాధిస్తున్న మహిళలు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మహిళలు, విద్యార్థినులు అన్ని రంగాల్లోనూ ముందుంటూ ప్రావీణ్యత సాధిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనంరాజు, సహాయ కార్యదర్శి కాసుల నరేష్ అన్నారు. మండలకేంద్రంలో శనివారం వీఆర్ జూనియర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థినీలకు ముగ్గుల పోటీలు, వ్యాసరచన పోటీ సింగింగ్‌పోటీలు నిర్వహించారు. ఎన్.భారతమ్మ ముగ్గులను సందర్శించి ముగ్గుల పోటీలో గెలుచుకున్న అభ్యర్థులను గుర్తించి ప్రస్తుత సమాజం పట్ల విద్యార్థులకు అవగాహన విధంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సహాయ కార్యదర్శి వనం రాజు కాసుల నరేష్ మాట్లాడుతూ అధ్యయనం పోరాటంతో పాటు, విద్యార్థిని విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలకు పెద్దపీట వేస్తుందని చెప్పారు. విద్యార్థులకు ఉపయోగపడే ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ప్రస్తుతం ఉన్నటువంటి సమాజంలో మహిళలపై జరిగే దాడులను ఎదుర్కొని అత్యున్నత స్థానాలకు వెళ్లి వారి కుటుంబానికి సమాజానికి మంచి పేరుని తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్టీపీఏ జిల్లా జనరల్ సెక్రెటరీ బొమ్మకంటి బాలరాజు,ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు చింతలశివ, ఆలేరు మండల అధ్యక్షులు కందుల నాగరాజ్, ఉపాధ్యక్షులు కంతివిక్రమ్, చెక్కలఎలేందర్, ఆది , సుజిత్, కళ్యాణ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అధికార పార్టీ పేరు చెప్పుకొని గీత కార్మికులపై వేధింపులకు భౌతిక దాడులకు పాల్పడుతున్న సొసైటీ అధ్యక్షుడు శంకర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ గీత కార్మికులు మండలకేంద్రంలో శనివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో జరుగుతున్న ప్రజాదర్బార్ వద్ద ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్,బీఎస్పీ నాయకులు మోడీగారి శ్రీశైలం,జనగాం శంకరయ్య డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు కాసుల నరేష్, మాదాని నవీన్, లక్కాకుల ప్రభాకర్, గీత కార్మికులు సొసైటీ డైరెక్టర్ జనగాం మహేష్,మోరిగాడి రాజు, మొరిగాడి బాలరాజు, అంబాల లక్ష్మీనరసయ్య,మొరిగాడి



రాములు ,పి.శ్రీనివాస్, పల్లె శివ, దూసరి భిక్షపతి, పల్లె భరత్, కృష్ణ, యాదగిరి, గడ్డాల రాజయ్య, జనగాం రమేష్ తదితరులు ఉన్నారు.

సంక్రాంతి ముగ్గులపోటీలు

నవతెలంగాణ-భువనగిరిరూరల్

రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్,వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి వారి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీగ్ధ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ భువనగిరి, హైదరాబాద్ సౌజన్యంతో సంక్రాంతి ముత్యాల ముగ్గులపోటీలు శ్రీగ్ధ ఇన్ ఫ్రా ప్రాజెక్ట్స్ వారు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీగ్ధ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ చైర్మెన్ దుంబాల విజేందర్‌రెడ్డి మాట్లాడుతూ మన సంస్కృతిని ప్రోత్సహించే కార్యక్రమాలు చేస్తున్న రోటరీ క్లబ్ భువనగిరి సెంట్రల్, వాసవిక్లబ్ యాదాద్రి భువనగిరి సేవలను కొనియాడారు.150 మంది మహిళలు పాల్గొనగా, గెలుపొందిన మొదటి బహుమతి కె.రూప రూ.10,000,కె.మౌనిక రెండో బహుమతి రూ.7,500, బి.రాధికకు మూడవ బహుమతి రూ.5000, 20 మందికి రూ.2500 విలువ గల కుక్కర్ బహుమతులు ప్రదానం చేశారు.ముగ్గుల పోటీలలో పాల్గొన్న 130 మందికి హాట్‌బాక్స్‌లు, కన్సోలేషన్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ సెంటర్ అధ్యక్షులు సద్ది వెంకటరెడ్డి, వాసవి క్లబ్ అధ్యక్షులు తాటిపల్లి రవీందర్ సంయుక్తంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్ గడ్డం జ్ఞానం ప్రకాష్‌రెడ్డి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కార్యదర్శి ఇరుకుల్లా రామకృష్ణ, రోటరీ క్లబ్ కార్యదర్శి పకీర్ కొండల్‌రెడ్డి, వాసవి క్లబ్ కార్యదర్శి సిగ్గుల చంద్రశేఖర్, రోటరీ కోశాధికారి హనీఫ్ మేమన్, వాసవి క్లబ్ కోశాధికారి మిఠింటి భాస్కర్ రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు జిల్లాల కొండల్ రెడ్డి క్లబ్ డైరెక్టర్ గుమ్ముల మల్లేష్, బుస్సా రమేష్,సభ్యులు పోలీ శంకర్‌రెడ్డి,బద్దం శ్రీనివాస్ రెడ్డి, యాస్ప ఉపేందర్, ఫోర్ట్ రోటరీ ఉపాధ్యక్షులు చిలకూరి వెంకట్‌రెడ్డి, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు ఇటిక్యాల లావణ్య, కార్యదర్శి గడ్డంజ్యోతి, ఇన్నర్‌వీల్ సభ్యులు గోదా కల్పన, యాస్పి స్పందన, వాసవి క్లబ్ సభ్యులు, శ్రీగ్ధ సిబ్బంది పాల్గొన్నారు.



డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు మెరుగైన సేవలందించాలి



నవతెలంగాణ-ఆలేరుటౌన్

డయాలసిస్ వ్యాధి గ్రస్తులకు మెరుగైన సేవలతో పాటు మానసికంగా మనోధైర్యాన్ని డాక్టర్లు అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు.మండలకేంద్రంలో శనివారం ప్రభుత్వ విప్, సునీత డయాలసిస్ సెంటర్‌ను,ప్రభుత్వాస్పత్రిని పరిశీలించారు.మెరుగైన సేవలతో పాటు మనోధైర్యం అందించాలనికోరారు. గవర్నమెంట్ హాస్పిటల్ నందు, డయాలసిస్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.డయాలసిస్ ప్రభుత్వాసుపత్రి వైద్య బృందం,ఆస్పత్రి సిబ్బంది,బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలీస్ రిక్రూట్మెంట్‌లో కఠిన నిబంధనలు తొలగించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కానిస్టేబుల్స్, ఎస్సై పోలీస్ రిక్రూట్మెంట్‌లో కొత్తగా ప్రవేశపెట్టిన ఘటినమైన నిబంధనలు తొలగించాలని, పరుగు పందెంలో అర్హత సాధించిన అభ్యర్థులకు మెయిన్స్ రాసే అవకాశం కల్పించాలని, ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కోశాధికారి బేజాడి కుమార్ డిమాండ్ చేశారు.శనివారం మండలకేంద్రంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయం ఆవరణలో ఆ సంఘం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నామమాత్రంగా కొన్ని ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వేసి ఎన్నికల జిమిక్కులు చేస్తూ నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడుతుందన్నారు. రాష్ట్రంలో లేని నిబంధనలు తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామకాలలో పెట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ నాయకులు శరత్, వెంకటేష్,అజయ్, రఘు, రమేష్, వేణుగోపాల్, అనిల్‌రెడ్డి, సుదర్శన్,రఘుపాల్, వినయ్‌కుమార్, భరత్, నాని, డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్ తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి పుణ్యక్షేత్రంలో ఏకలవ్య సత్రం ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రం వద్ద ఏకలవ్య సత్రం ఏర్పాటు చేయాలని కోరుతూ ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నర్సింహ ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు మండలకేంద్రంలో శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో జరిగిన ప్రజాదర్బార్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదగిరి గుట్ట పుణ్యక్షేత్రంలో ఏకలవ్య సత్రం ఏర్పాటు చేయాలని, పందుల పెంపకం దారులకు ప్రత్యేక న్యాయం చూపించాలని పేర్కొన్నారు.స్పందించిన ఎమ్మెల్యే సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కూతాడి సురేష్, జిల్లా ప్రధానకార్యదర్శి కూతాడి యాదగిరి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కూతటి అంజన్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మనుపటి అంజి, కుతాటి అఖిల్,కావడిసంతోష్, అంగడి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





దివిస్ పరిశ్రమ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

దివిస్ పరిశ్రమ గ్రామాల్లో చేస్తున్న సేవలు అభినందనీయమని దేవలమ్మ నాగారం సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.శనివారం ఆ గ్రామంలో దివిస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల పశువైద్యాధికారి శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ పశువులకు వచ్చే వ్యాధుల పట్ల అశ్రద్ధ చేయెుద్దని రైతులకు సూచించారు.గ్రామంలో పశువులకు, మేకలకు, గొర్రెలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజమ్మ, దివిస్ పరిశ్రమ సీఎస్ఆర్ ఇన్‌చార్జి వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ, జి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మైనర్లను కిడ్నాప్ చేసిన వ్యక్తి రిమాండ్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఇద్దరు మైనర్లను కిడ్నాప్ చేసిన వ్యక్తి మెడబోయిన యకేష్‌ను శుక్రవారం ఏసీపీ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు భువనగిరి బస్టాండ్‌లో ఉండగా, సాయంత్రం అరెస్టు చేశారు.అతనిపై ఫోక్సో, కిడ్నాప్, రేప్ కేసు కింద అరెస్ట్ చేసి శనివారం కోర్టుకు రిమాండ్ చేశారు.



ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలి

- ఆర్డీఓ వెంకటఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-చౌటుప్పల్

పేద, మధ్యతరగతి పిల్లలు ఎక్కువగా చదివే ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని, వారిని మంచి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని చౌటుప్పల్ ఆర్డీఓ వెంకట ఉపేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆర్డీఓ కార్యాలయ ఆవరణలో పీఆర్‌టీయు టీఎస్ క్యాలెండర్, డైరీని ఆ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు వర్కాల కిశోర్, రేగట్టె రాజిరెడ్డి, ఉపాధ్యాయ నాయకులు మోటె సత్తయ్య, ఉపేందర్‌జీ, కేఆర్.మాధవరెడ్డి, సురేందర్‌రెడ్డి, గీతాంజలి, రవీందర్‌రెడ్డి, కృష్ణ, లూర్దురెడ్డి, కమలాకర్‌రెడ్డి, రేఖ, నర్సమ్మ ప్రసాద్ పాల్గొన్నారు.

సంఘ సంస్కర్త శాంతాసిన్హా పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-భువనగిరి

చదువుల తల్లి, సంఘసంస్కర్త, బాలల హక్కుల కోసం నిరంతరం కృషి చేసే జాతీయ బాలల హక్కుల కమిషన్ మాజీ చైర్మెన్, రామన్ మెగాసెస్ అవార్డు గ్రహీత శాంతా సిన్హా పుట్టినరోజు వేడుకలు శనివారం భువనగిరి జిల్లా కేంద్రంలోని నెంబర్ 2 పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణ సమితి, జిల్లా అధ్యక్షులు ఆవులవినోద్,ఆలిండియా పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ మాట్లాడుతూ శాంతాసిన్హా ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్ళడానికి నేటి మహిళా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. బాలల హక్కుల కోసం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు, బాల్యవివాహాల నిర్మూలనకు ఎంతో కృషి చేశారన్నారు. జిల్లా కేంద్రమైన నంబర్ 2 పాఠశాలలో ప్రతి శనివారం జరిగే బాలసభలో భాగంగా ఈరోజు శాంతా సిన్హా పుట్టినరోజు వేడుకలు జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ పుట్టినరోజు వేడుకలలో నెంబర్-2 ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, ఉపాధ్యాయులు శైలజ,విజయ, వరలక్ష్మి,బాలల హక్కుల పరిరక్షణ సమితి ఆత్మకూరు(ఎం) మండల అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం, విద్యా ఉద్యమం జిల్లా నాయకులు ముడుగుల శంకర్ విద్యార్థులు పాల్గొన్నారు.



రవాణా రంగ కార్మికుల సంఘర్ష యాత్రను జయప్రదం చేయండి

నవతెలంగాణ-తుర్కపల్లి

రవాణా రంగ కార్మికుల సంఘర్ష యాత్రను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ కోరారు.శనివారం మండలకేంద్రంలోని తెలుగుతల్లి విగ్రహం వద్ద రవాణారంగ కార్మికుల సంఘర్షయాత్ర పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.యాత్ర జనవరి 3న ఖమ్మంలో ప్రారంభమై జీపుయాత్ర 2023 జనవరి 8న మన యాదాద్రి భువనగిరి జిల్లాకు రాబోతున్నదన్నారు.యాదగిరిగుట్ట,ఆలేరులో జరిగే సభలలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర ఆటో యూనియన్ అధ్యక్షులు బోయిని సత్తయ్య ట్రాన్స్‌పోర్టు రంగం జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన బలరాం, జిల్లా కమిటీ సభ్యులు కట్కూరి వెంకటేశం, ఆటోయూనియన్ మండల నాయకులు సోమన్న గణేష్, సోమల మల్లేశం, కోట శ్రావణ్, భూక్యా జ్వాలానాయక్,సరిమానాయక్, బోయిని శివకుమార్,కోట నర్సింహ, కొక్కొండ పోచయ్య పాల్గొన్నారు.



క్రీడోత్సవాలను ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-వలిగొండ

మండలకేంద్రంలో ఎఫ్ఎస్‌సీఏ నిర్వహించిన జిల్లాస్థాయి గ్రామీణ క్రీడోత్సవాలను యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ అధ్యక్షులు ఎలిమినేటి సందీప్‌రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ల్లోసాన్ని ,క్రమశిక్షణను పెంపొందిస్తాయని తెలిపారు.ఎఫ్ఎస్‌సీఏ క్లబ్ నిర్మాణానికి తగిన సహకారం అందిస్తామని తెలిపారు.పాఠశాల ప్రహరీ నిర్మాణానికి, ఓపెన్‌జిమ్ నిర్మాణానికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్,వైసీపీ బాతరాజుఉమాబాలరాజు, ఎంపీటీసీలు పాలుచం రమేష్,కుందారపు యశోద ,కొమురయ్య, పల్లెర్ల భాగ్యమ్మ రాజు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

నవతెలంగాణ-బొమ్మలరామారం

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరంలాంటిదని మండల పరిషత్ అధ్యక్షులు చిమ్ముల సుధీర్‌రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని చీకటిమామిడి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేసి మాట్లాడారు.ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహాయంతో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఇంటింటికి వెళ్లి అందజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు వెంకటేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ కుశంగల సత్యనారాయణ,వైస్ ఎంపీపీ గొడుగు శోభ చంద్రమౌళి,సర్పంచ్ మచ్చ వసంత శ్రీనివాస్, రాగుల బలరాం,సర్పంచ్ మెడబోయినగణేష్, బీఆర్ఎస్ మండల యూత్ ప్రధానకార్యదర్శి మానుకరాజు, బొర్రా నర్సింహ. గాజుల బాలరాజు,బీఆర్ఎస్ మండలనాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వైపు యువత చూపు



నవతెలంగాణ-ఆలేరురూరల్

బీజేపీ పాలనతో విసిగి చెందిన యువత బీఆర్ఎస్ వైపు చూస్తుందని ఆ పార్టీ మండలఅధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ అన్నారు.శనివారం మండలంలోని కొలనుపాక గ్రామంలో ఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆయన విలేకర్లతో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని పండిపడ్డారు.దేశ ప్రజల సహకారం చూసే నాయకుడు సీఎం కేసీఆరేనన్నారు.ఈ కార్యక్రమంలో. మండల నాయకులు దూసరి గణేష్ ,చిట్టబోయిన ప్రవీణ్ ,దర్శనం క్రాంతి, పంబాల శివ, పెద్దపైన రాజు, మేదర్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

327 యూనియన్ డైరీ ఆవిష్కరణ

భువనగిరిరూరల్ :పట్టణంలోని సాయికన్వెన్షన్‌లో రాష్ట్ర విద్యుత్ శాఖ 327 యూనియన్ డైరీను సోమవారం ఆవిష్కరించనున్నట్టు ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి కుసంగి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బండారు శ్రీనివాసరావు, గ్యార నర్సింగరావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.డైరీ ఆవిష్కరణకు రాష్ట్ర నలుమూలల నుంచి యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఎన్‌టీయూసీ జాతీయఅధ్యక్షుడు సీఎండి డి.ప్రభాకర్ రావు, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు.

9న భీమిరెడ్డి నర్సింహారెడ్డి శత జయంతి వారోత్సవసభ

నవతెలంగాణ-సూర్యాపేట

హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఈనెల 9న ఉదయం పదిగంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే వీర తెలంగాణ సాయుధ పోరాట యోధులు, మాజీ ఎంపీ భీమిరెడ్డి నర్సింహారెడ్డి శత జయంతి వారోత్సవాల సభ జయప్రదం చేయాలని పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు వరికుప్పల వెంకన్న పిలుపునిచ్చారు.జిల్లా కార్యదర్శి షేక్ నజీర్‌తో కలిసి శనివారం స్థానిక బీఎన్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.'తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తి- రాజకీయ సామాజిక అంశంపై-బీఎన్ ప్రభావం' అనే అంశంపై బీఎన్ శత జయంతి సభ జరుగుతుందన్నారు.సభకు ముఖ్యఅతిథిగా ఎంసీపీఐయూ జాతీయ కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ హాజరవుతారని పేర్కొన్నారు.వక్తలుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి తో పాటు వామపక్ష పార్టీల నాయకులు యుద్ధనౌక గద్దర్, అరుణోదయ నాయకురాలు విమలక్క, కవులు, కళాకారులు, మేధావులు,బీఎన్ అనుచరులు, సహచరులు హాజరవుతున్నారని పేర్కొన్నారు.

మున్సిపల్ పరిధిలోని సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

నూతనంగా ఏర్పడిన తిరుమలగిరి మున్సిపాలిటీలో సమస్యలు కుప్పలుకుప్పలుగా పేరుకుపోయాయని, వెంటనే వాటిని పరిష్కరించాలని కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ఎలిసోజ్ నరేష్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ సమస్యలపై కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో అన్ని వార్డులలో మురికి కాలువల నిర్మాణం లేకపోవడం వల్ల వీధులు బురదగా, అపరిశుభ్రంగా ఉండడం వల్ల ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు.నూతన మురికి కాలువలు,సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు.ముఖ్యంగా ఈ మధ్యకాలంలో పట్టణకేంద్రంలో కోతులు, పందులు, కుక్కలు జనావసాలలో స్వైర విహారం చేసి ప్రజలను అనేక రకాలుగా నష్టపరుస్తున్నాయన్నారు.వీటిపై ఉన్నతాధికారులతో సమీక్షించి,వీటి బారి నుండి ప్రజలకు రక్షణ కల్పించాల్సిందిగా కోరారు.చీకటి వేళలో వీధిలైట్లు వెలుగకపోవడం వల్ల బాటసారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్, ఫస్ట్ వార్డ్ కౌన్సిలర్ గుగులోతుభాస్కర్, కాంగ్రెస్ జిల్లాకార్యదర్శి గంటా అమరేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు వంగాల దానయ్య, మైనార్టీ సెల్ మండల నాయకులు మహమ్మద్ ఆఫీస్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కందుకూరి విశ్వేశ్వర్, నాయకులు కన్నబోయిన మల్లయ్య, లోడే సాయి, దొంతరబోయిన నర్సింహ, పాలబిందెల రవి, యూత్ కాంగ్రెస్ నాయకులు బోండ్ల వంశీ, కొత్తపల్లి ఉపేందర్, వరుకుప్పల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటను ప్రథమస్థానంలో ఉంచాలి

సూర్యాపేట :పోస్టల్ ఖాతాదారులకు ఉద్యోగులు మంచి సేవలు అందించి సూర్యాపేట డివిజన్‌ను రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిపేలా కృషి చేయాలని డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన డివిజన్ పోస్టల్ రథసారథుల మేధో మదన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధితశాఖ అందించిన లక్ష్యాలను, సాధించాల్సిన అంశాలపై ఉద్యోగులు క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని సూచించారు.పోస్టాఫీసుల్లో ప్రస్తుతం 350 రకాల సేవలను ఖాతాదారులకు అందిస్తున్నామన్నారు.సుకన్య యోజన పథకం గ్రామీణప్రాంతాల ప్రజలకు ఓ వరంలా నిలిచిందన్నారు.వీటితో పాటు ప్రభుత్వ బ్యాంకులు అందించే అన్ని రకాల సేవలను పోస్టల్ శాఖ అందజేస్తుందన్నారు.ముఖ్యంగా గ్రామీణప్రాంతాల ప్రజలు శాఖ అందించే సేవలను సద్వినియోగ పరచుకోవాలని కోరారు.ఈ సమావేశంలో సూర్యాపేట వెస్ట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ సైదిరెడ్డి,సూర్యాపేట ఈస్ట్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ సురేష్,హుజూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ సందీప్,మిర్యాలగూడ పోస్ట్‌మాస్టర్ లక్ష్మీనారాయణ, సూర్యాపేట పోస్ట్‌మాస్టర్ జయమ్మ,సబ్ పోస్ట్‌మాస్టర్లు యాదగిరి, సుధాకర్, మురళీకృష్ణ, సునీల్‌కుమార్, సిరాజుద్దీన్,ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన కాంగ్రెస్ బృందం

తిరుమలగిరి :పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో మంచినీటి వసతి మరుగుదొడ్ల సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు నరేష్ ఆరోపించారు శుక్రవారం కాంగ్రెస్ బృందం పాఠశాలలోని సౌకర్యాలను పరిశీలించింది.ఈ సందర్భంగా అక్కడ పరిస్థితులను చూసి అసహనం వ్యక్తం చేశారు.పాఠశాలలో 200 మంది మహిళా విద్యార్థులకు కేవలం రెండు మరుగుదొడ్లే ఉండడం వీటిలో నీటి సౌకర్యం లేకపోవడం దారుణమన్నారు. తాగే నీటి వసతి లేక విద్యార్థులు ట్యాంక్ నుండి వచ్చే కలుషితమైన నీటిని మంచినీరుగా తాగుతున్నారన్నారు.సంబంధిత అధికారులకు విన్నవించినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తమర్ని పట్టించుకునే వారే లేరని వాపోయారు.ఎవరు బాధపడొద్దని, త్వరలోనే మీ అందరికీ మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా కృషి చేస్తామని ధైర్యానిచ్చారు.ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరు అంబేద్కర్ మాట్లాడుతూ బంగారు తెలంగాణలో పాఠశాలలో మరుగుదొడ్లు లేకపోవడం దారుణమన్నారు.వెంటనే మండల విద్యాధికారి స్పందించి పాఠశాలలో మంచినీటి మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంట అమరేందర్‌రెడ్డి, వంగాల దానయ్య మైనార్టీ సెల్ మండల చైర్మెన్ మొహమ్మద్ హాఫీజ్, కౌన్సిలర్ గుగులోతు భాస్కర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కందుకూరి విశ్వేశ్వర్, మండల నాయకులు కన్నెబోయిన మల్లయ్య, దండుగుల యాదగిరి,కాంగ్రెస్ మున్సిపల్ నాయకులు బోండ్ల వంశీ, దొంతరబోయిన నర్సింహ, పాలబిందెల రవి, కొత్తపల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే ధ్యేయం

నవతెలంగాణ-కోదాడరూరల్

మహిళా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక పథకాలు అమలు చేస్తుందని శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం పాత మండల పరిషత్ కార్యాలయంలో పురపాలక సంఘం మెప్మాలో పనిచేస్తున్న ఆర్పీలు ఏర్పాటుచేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళా సంఘాలకు 10 లక్షలు వడ్డీ లేని రుణం ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. పట్టణంలో మహిళలు అందరిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలతో పాటు స్త్రీనిధి ఏర్పాటుచేసి అవసరమైన వారికి రుణాల అందిస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తుంది తెలిపారు. పట్టణంలో మహిళా సంఘాల సంక్షేమానికి విశేష సేవలు అందిస్తున్న ఆర్పీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆర్పీలు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు.. అనంతరం కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవితా రాధారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంపటి మధుసూదన్, కౌన్సిలర్లు కల్లూరి పద్మజ, కోట మధు, కందుల చంద్రశేఖర్, కట్టేబోయిన జ్యోతి శ్రీనివాస్ యాదవ్,



ఖదీర్ పాషా, ఖాజా మొయినుద్దీన్, గుండెల సూర్యనారాయణ, బెజవాడ శిరీష శ్రావణ్, మైస రమేష్, మేధర లలిత,షైక్ మదర్ ,మామిడి రామారావు, కమదన చందర్రావు, యేసయ్య పాస్టర్, కందరపోయిన వేలాద్రి, రాయపూడి వెంకటనారాయణ, ముస్తఫా, ఆర్పీలు కేజ్జమ్మ, దేవి, సునీత, అనసూర్య, రాజేశ్వరి, రమ్య, స్వాతి, మధురిమ, సుమిత, నాగేంద్ర, నాగమణి, అరుణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల పట్టాలను వెంటనే పంచాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

పేదల ఇండ్ల స్థలాలు కోసం సేకరించిన భూమిలో ఇండ్ల పట్టాలను వెంటనే పంచాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు గుడిబండ గ్రామస్తులతో ధర్నా నిర్వహించి మాట్లాడారు.రెండు ఎకరాల 17 గుంటల భూమి,సర్వే నెంబర్ 429లో 6 ఎకరాల 17 గుంటల భూమిని చట్టప్రకారం సేకరించి 10 ఏండ్లు పూర్తి కావస్తున్న ఇంతవరకు పేదలకు భూమి పంపిణీ చేయలేదని వాపోయారు. ప్రభుత్వం ఇప్పుడు ప్రతి లబ్ధిదారుడికి ఇంటి నిర్మాణానికి మూడు లక్షలు ఇస్తామంటూ మభ్యపెడుతుందని, ఇది సమంజసం కాదని పాత విధానం ప్రకారమే భూమిని పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలంటూ కోరారు. అనంతరం వినతిపత్రాన్ని డీఏవో దేవకరునకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కాలతెరిపి నాగయ్య, ప్రేమ్ చంద్, ఎస్కే జానీమియా, నూక తొట్టి రాందాస్, బంగారు దుర్గ, ఓరుగంటి రామకృష్ణారెడ్డి, పులి రాజారావు, పుచ్చకాయల రవి, ఊదర మరియమ్మ పసుపులేటి సావిత్రి, నాగరాజు, భూక్యా నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నూతన వెలుగులు నింపాలి

సూర్యాపేట :సంక్రాతి పండుగ అందరి ఇండ్లలో నూతన వెలుగులు నింపాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.జీ షాపింగ్ మాల్ అధినేత,45వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక మినీట్యాంక్ బండ్ వద్ద నిర్వహించిన సంక్రాతి ముగ్గుల పోటీలను ఆయన ప్రాంభించి మాట్లాడారు.ఈసారి కన్నుల పండుగగా సంక్రాతి సంబురాలు జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.జిల్లా ప్రజలందరికి నూతన సంవత్సర, సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ముగ్గుల పోటీలో పాల్గొని విజేతేలైన వారికి బహుమతులను ప్రదానం చేశారు.ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ వట్టె జానయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, పట్టణఉపాధ్యక్షులు యండి చాంద్‌పాషా, కౌన్సిలర్ ఆకుల కవిత లవకుశ,సల్మా, దండు రేణుక తదితరులు పాల్గొన్నారు.

నేటి ఆదానే రేపటి భరోసా

పెన్‌పహాడ్ :నేటి ఆదానే రేపటి భరోసా అని జెడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య అన్నారు. మండల పరిధిలోని అనంతారం గ్రామంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ అఖిలరెడ్డి అధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన పోస్టల్ మేళాను సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తపాలా శాఖలో ఎన్నో పథకాలు ప్రజలకు ఉపయోగపడే సేవలు అందుబాటులో ఉన్నాయని, వాటిని ప్రజలందరూ సద్వినియోగ పరచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, బోడ లింగయ్య, తపాల ఖాతాదారులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం షారాజీపేట గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన దూడల యాదగిరి కుటుంబానికి గ్రామ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు 50 కిలోల బియ్యం శనివారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాంతి మహేందర్, మండల జనరల్ సెక్రెటరీ రచ్చ రామనర్సయ్య, వార్డు సభ్యులు దూడల శ్రీధర్, పసుపుల సురేష్ ,సిద్ధులు, కో ఆప్షన్ సభ్యులు అశోక్, గ్రామశాఖ అధ్యక్షుడు మహేందర్, నాయకులు రవి, కిష్టయ్య, సిద్దయ్య, అంజయ్య, బాలయ్య, స్వామి, నాగరాజు, సత్తయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ డైరీ, క్యాలెండర్-2023 ఆవిష్కరణ

నవతెలంగాణ-అర్వపల్లి

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ చేతుల మీదుగా శనివారం పీఆర్టీయూ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బి.బాలునాయక్, జిల్లా అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చింతరెడ్డి. రామలింగారెడ్డి, జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు జెల్లా ప్రసాద్,హెచ్ఎం తబిత, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు దొంగరి మహేష్, చిప్పలపల్లి ధర్మయ్య,జి.చంద్రారెడ్డి,జె.పురుషోత్తం, వి.మధుకర్, ఎం.రాము పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

పురపాలక సంఘంలోని సాయిగూడెం రెండో వార్డులో పానుగంటి రామచందర్, ఆలేటి ఏసమ్మ అనారోగ్యంతో మరణించగా, కాంగ్రెస్ ఆలేరునియోజకవర్గ ఇన్‌చార్జి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బీర్ల ఐలయ్య మృతుల కుటుంబాలకు 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్, సాయిగూడెం అధ్యక్షులు బీమగాని ప్రభు, కట్టగుమ్ముల సిద్ధారెడ్డి, ముదపాక ఎల్లయ్య, ముదపాక నర్సింహ, పుట్ట శ్రీనివాస్, వరిమడ్ల లక్ష్మణ్, ఆలేటి వెంకటేష్ , ముదపాకసంపత్, బొడ్డు మల్లేష్, పెద్దబొడ్డు మల్లేష్ , చిన్న ముదపాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-రామన్నపేట

పట్టణానికి చెందిన రిటైర్డ్ ఎక్సైజ్ ఎస్సై జిల్లా యాదగిరి 67వ జయంతిని పురస్కరించుకొని శనివారం జనంపల్లి గ్రామ ఎంపీటీసీ వేమవరం సుధీర్‌బాబు యాదగిరి కుటుంబసభ్యులతో కలిసి స్థానిక ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవాచారి, జిల్లా మోహన్, అక్కినేపల్లి ప్రవీణ్‌కుమార్, జిల్లా వినోద్ కుమార్,దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి ముస్లిం జేఏసీ విస్తృతస్థాయి సమావేశం

నవతెలంగాణ-భువనగిరి

స్థానిక ముస్లిం షాదీఖానలో భువనగిరి ముస్లిం జేఏసీ యాదాద్రి జిల్లా విస్తృత స్థాయి సమావేశం గౌరవ అధ్యక్షులు సయ్యద్ అహ్మద్, అఫ్జల్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు జేఏసీ నాయకులు మాట్లాడుతూ ముస్లిముల హక్కుల కోసం ఈ యొక్క జేఏసీ జిల్లావ్యాప్తంగా పని చేస్తుందని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి వివిధ పథకాల ద్వారా వచ్చే నిధులను నిరుపేద కుటుంబాలకు అందేవిధంగా కృషి చేస్తామన్నారు.ముస్లిములకు హక్కులకోసం ప్రజాస్వామ్యబద్ధంగా ప్రభుత్వాలతో రాబట్టుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆబేద్ అలీ, జావీద్‌ఖాద్రి,షేక్‌హమీద్‌పాషా, ఎండి.ఇస్తియాక్‌అహ్మద్, ఎండి.ముజీబ్, ఎండి. ఇంతియాజ్ అహ్మద్,ఎండీ షానూర్,ఎండిఅవేజ్‌చిస్తీ, ఎండి పప్పు, ఎండి.సలావుద్దీన్, ఎండి మోయిన్, ఎండి.ఖాజం, ఎండి.ఇబ్రహీం, ఎండి.షరీఫ్, ఎండీ ఆమెర్‌చఎండీ షహేబాజ్ షేక్ పాల్గొన్నారు.

9న రాష్ట్ర సదస్సుకు కదిలిరండి

నవతెలంగాణ-భువనగిరి

ఎస్సీ వర్గీకరణ చట్ట భదత కల్పించాలని, డప్పు చెప్పు పింఛన్ అమలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈ నెల 9న కరీంనగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి సదస్సుకు తరలిరావాలని ఆ సంఘం నాయకులు చింతల శంకర్‌మాదిగ కోరారు.శనివారం పట్టణంలోని రహదారిబంగ్లాలో ఎమ్మార్పీఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మహిళా అధ్యక్షురాలు సూర్వంగ సుగుణ, కోటసుధాకర్, ముడుగులరామచంద్రమాదిగ, సీతారాములు,కొండాపురం శ్రీనివాస్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై క్షేత్రస్థాయి పర్యటన

కోదాడరూరల్ :క్షేత్రస్థాయి పర్యటనలతో విద్యార్థులకు పర్యావరణం పరిరక్షణ పట్ల అవగాహన పెరుగుతుందని తేజ విద్యాలయ ప్రిన్సిపల్ రమా సోమిరెడ్డి అన్నారు. శనివారం పాఠశాల విద్యలో భాగంగా కోదాడ తేజ విద్యాలయ 8వ, 9వ తరగతి విద్యార్థులు గరిడేపల్లి మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పర్యావరణ విద్యలో భాగంగా వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్క రణలు, సేంద్రియ పద్ధతులు, పట్టుపురుగుల పెంపకం, భూసార పరీక్ష, జీవ రసాయన ఎరువులు, పుట్టగొడుగుల పెంపకం,జీవ వైవిధ్యం ఇలా చాలా అంశాల మీద విద్యార్థులకు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో జీవ శాస్త్ర అధ్యాపకురాలు సరళ, రేణుక పాల్గొన్నారు.

టీఎస్‌పీఆర్టీయూ-2023 క్యాలెండర్ ఆవిష్కరణ

చివ్వెంల :టీఎస్‌పీఆర్టీయూ మండల శాఖ ఆధ్వర్యంలో 2023క్యాలెండర్‌ను మండలకేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో శుక్రవారం ఎంఈఓ గోపాల్‌రావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి రామలింగారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, శివశంకర్, చొక్కారావు, జిల్లా బాధ్యులు సత్యనారాయణరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సౌజన్య, దేగల కృష్ణ, మండల అధ్యక్షుడు షేక్ బషీర్, మండల ప్రధాన కార్యదర్శి బండారు చంద్రారెడ్డి, రామయ్య పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన దామరభీమనపల్లి సర్పంచ్

నవతెలంగాణ-మర్రిగూడ

మునుగోడు ఉపఎన్నికల సందర్భంగా దామెర భీమనపల్లి గ్రామ ఇన్‌చార్జిగా వ్యవహరించిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని శనివారం హైదరాబాదులోని ఆయన చాంబర్‌లో మర్రిగూడ మండల దామెర భీమనపల్లి సర్పంచ్ కుంభం శ్రీనివాసరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఉపఎన్నికల హామీలను అమలు చేయాలని వినతి పత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే ఉపఎన్నికల హామీలను పూర్తి చేస్తామని హామీనిచ్చారని ఆయన తెలిపారు. ఆయన వెంట అచ్చిని సైదులు ఉన్నారు.

టీయూడబ్ల్యూజే రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మర్రిగూడ

ఈనెల 8, 9, 10 తేదీలలో హైదరాబాదులో జరిగే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ద్వితీయ మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడబ్ల్యూజే 143 జిల్లా నాయకులు గెలంక గురుపాదం హాజరై మాట్లాడారు. రాష్ట్ర మహాసభలను నల్లగొండ జిల్లా నుండి జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే 143 మర్రిగూడ మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులు వడ్డే రమేష్, ఉపాధ్యక్షులు తుప్పరి రఘు, ప్రధాన కార్యదర్శి పల్లె యాదయ్య, సహాయ కార్యదర్శులు ఏర్పుల శ్రీశైలం, గునగంటి యాదయ్య, కోశాధికారి కొంపల్లి నాగరాజు, కార్యవర్గ సభ్యులు లపంగి మహేందర్, ఈద కాశి, దామెర వినోద్‌కుమార్, యాదగిరి, కొర్ర ఆమోస్ ఎన్నికయ్యారు.

ఫ్లోరైడ్ బాధితురాలికి మంత్రి కేటీఆర్ సాయం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం వట్టిపల్లి గ్రామానికి చెందిన ఫ్లోరోసిస్ విముక్తి సమితి రాష్ట్ర నాయకురాలు పానుగంటి తిరుపతమ్మకు రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు శుక్రవారం మునుగోడు ఉపఎన్నికల హామీలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి, గతంలో ఇచ్చిన హామీ మేరకు తిరుపతమ్మ ఇంటి నిర్మాణానికి రూ.5.4 లక్షల చెక్కును అందజేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. కొన్ని ఏండ్లుగా ఫ్లోరోసిస్ వ్యాధితో బాధపడుతున్న తిరుపతమ్మ తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా జీవనం కొనసాగిస్తూ దిక్కుతోచని స్థితిలో దాతల కోసం ఎదురుచూస్తున్నది. అడగగానే సాయం చేసిన మంత్రి కేటీఆర్‌కు ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, ఫ్లోరోసిస్ రాష్ట్ర సమితి కన్వీనర్ కంచుకుంట్ల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మించాలని వినతి

నవతెలంగాణ-దామరచర్ల

దామరచర్ల నుండి జాన్‌పాడు వరకు అధ్వాన్నంగా ఉన్న రోడ్ స్థానంలో కొత్తగా రోడ్డు నిర్మించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం మిర్యాలగూడ ఆర్‌అండ్‌బీ డివిజన్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్ మాట్లాడుతూ దామరచర్ల నుండి జాన్‌పాడ్ వెళ్లే రహదారి అధ్వాన్నంగా తయారవడంతో వాహనదారులు ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నట్టు చెప్పారు. ఈ నెల 26, 27 తేదీలలో జాన్‌పాడ్ దర్గా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు ప్రభుత్వ ఉత్సవ కమిటీ వర్గాలు తెలిపాయి. తక్షణమే దామరచర్ల నుండి జాన్ పాడ్ వరకు రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉత్సవాల సమయంలో పార్టీ ఆధ్వర్యంలో ఆ రోడ్డుపై ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, సీటియూ మండల కార్యదర్శి బైరం దయానంద్, పార్టీ సీనియర్ నాయకులు పాపనాయక్, ఎర్ర నాయక్, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

నవతెలంగాణ-దామరచర్ల

సారథి కళాకారులు సంక్షేమ పథకాలైన రైతు బీమా, రైతు బంధు ఆసరా పెన్షన్లు పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యం వంటి అంశాలపై దామరచర్ల గ్రామ ప్రజలకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ గంట శ్రీనివాస్ మాట్లాడుతూ కళాకారులు ఆటపాటల రూపంలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో సంక్షేమ పథకాలపై ప్రజలకు తెలియజెప్పటం చాలా బాగుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బీ.కిరణ్, కార్యదర్శి దుర్గయ్య, కళాకారులు ప్రతాప్ కొండల్, పుష్ప, సునీత, వసంత, మల్లిక, శ్రీను, లతీఫ్, ఇరిగి శ్రీను, ఇందిర, ప్రియాంక, సైదమ్మ , గ్రామ ప్రజలు తదితరులున్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రానికి చెందిన కామిశెట్టి వెంకటయ్య గత నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించారు. వెంకటయ్యతో పాటు పదవ తరగతి వరకు చదువుకున్న స్నేహితులు అందరూ కలిసి శనివారం వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.40 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, యాదయ్య, నిమ్మల రమేష్, కామిశెట్టి వెంకటయ్య, గాదెపాక సైదులు, పిల్లలమర్రి కిరణ్, కామిశెట్టి పాండు, కామిశెట్టి నాగరాజు, కామిశెట్టి రాజు, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఉపాధ్యాయురాళ్లకు సన్మానం

నవతెలంగాణ-చింతపల్లి

చింతపల్లి మండలంలోని దేవరకొండ డివిజన్లో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నందు సావిత్రిబాయి పూలే 192 వ జయంతి వారోత్సవాల సందర్భంగా శనివారం బీసీ సంక్షేమ సంఘం మండల మహిళా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాఠశాలలోని సిబ్బంది అందరిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ అధ్యక్షులు సిరికొండ జనార్ధన్ రాజు,చారి పున్న శైలజ పగిడిమర్రి సంపూర్ణ మొర శ్రీదేవి చోల్లేటి భాస్కరాచారి నేతల వెంకటేష్ కేజీబీవీ ప్రిన్సిపల్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

మునుగోడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం

● ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు శనివారం మునుగోడు మండలంలోని గుడాపూర్, కల్వలపల్లి, బీరెల్లిగూడెం, పులిపలుపుల, జమస్థాన్ పల్లి, గుండ్లోరిగూడెం గ్రామాల్లో సుమారుగా ఎస్ డీ పీ నిధులు రూ.1.20 కోట్లు, ఎన్ ఆర్ ఈ జీ ఎస్ కింద రూ.2 కోట్లతో సీసీ రోడ్లు, అంతర్గత సీసీ రహదారులు పనులను శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసరైన సమయంలో మంచి నిర్ణయం తీసుకొని ఉప ఎన్నికల్లో నన్ను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని అన్నారు. గెలిచి రెండు నెలల ఒక్క రోజు మాత్రమే అయిందని ఈ వ్యవధిలోనే మునుగోడు నియోజకవర్గానికి అత్యధిక నిధులు మంజూరు చేసినట్టుగా తెలిపారు. గత ఎమ్మెల్యే సొంత కాంట్రాక్టుల కోసమే పని చేశారే తప్ప ప్రజలకు చేసిందేమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ



కర్నాటి స్వామి యాదవ్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి ఎంపీటీసీలు వంటపాక వెంకటమ్మ వెంకటయ్య బొలుగురి లింగయ్య పొలగోని విజయలక్ష్మి సైదులు ఈద నిర్మల శరత్ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు ఎండి రఫీక్ సర్పంచులు కంచి జ్యోతి ప్రసాద్ పందుల మారయ్య పంతంగి పద్మ స్వామి పల్లెబోయిన యాదయ్య వివిధ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-చందంపేట



ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పాలన అందిస్తుందని బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం నేరడుగొమ్ము మండలం పెద్దమునిగల్ గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు ఎమ్మెల్యే పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమం దేశమంతా అందించాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారు అని అన్నారు. ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తకు పార్టీ నిరంతరం అండగా తోడుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణావత్ పద్మహన్మ నాయక్, జడ్పీటీసీ కేతవత్ బాలు, పీఏసీఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లోకసాని తిరుపతయ్య, వైస్ ఎంపీపీ అరేకంటి రాములు, వాంకునవత్ బిక్కు,సర్పంచ్ పంబాల అంజయ్య,కేతవత్ రవీందర్, వాడిత్య బాలు,పల్స వెంకటయ్య,బైరెడ్డి కొండల్ రెడ్డి,బోడ్డుపల్లి కృష్ణ,కుంభం నరేష్‌గౌడ్,ఏలుక రాములు,శ్రీపతి అంజయ్య,బషీర్,దూడ బావోజీ,భారత్,ముక్కమల్ల సాయన్న, వంకునవత్ నాగు నాయక్,చెన్నకేశవులు,రాజు ,నీలా విజయ్,బాణావత్ రవి,అదెపు ముత్యాలు,బకథట్ల అంజి తదితరులు పాల్గొన్నారు.

బీసీల ఇండ్లు కూల్చడం హేయమైన చర్య

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఉత్తరాఖండ్ రాష్ట్రంలో సుమారు 4వేల మంది బీసీ కులాలకు చెందిన వారి ఇండ్లను కూల్చడం హేయమైన చర్య అని ఏఐఎంఐఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ ఫరూక్, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వారు వినతి పత్రం అందించి మాట్లాడారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో బీసీలకు చెందిన ఇళ్లను కూల్చివేయడంతో సుమారు 50 వేల మంది ప్రజలు రోడ్ల మీదకు వచ్చే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్యలను ఉపసంహరించుకొని బీసీలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎంపీ పార్టీ ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య, నాయకులు బంటు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

నవతెలంగాణ-త్రిపురారం

అధికారులు, ప్రజాప్రతినిధులు సన్వయంతో పనిచేయాలని శాసనమండలి సభ్యులు ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శనివారం త్రిపురారం మండల ఎంపీపీ అనుముల పాండ్రమ్మ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయనతో పాటు తెలంగాణ రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ పాల్గొని మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని, మండలాన్ని అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఈ సందర్భంగా పలు విభాగాల అధికారులు నివేదికలు సమర్పించారు. సభ్యులు తమ గ్రామాల సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించారు. గిరిజన తండాల్లో అర్హులైన గిరిజనులకు సీఎం గిరి వికాస్ పథకం కింద 100శాతం సబ్సిడీతో మోటార్ సెట్లు కొంతసెట్లు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అలివేలు మంగమ్మ, జడ్పీటీసీ, భారతి భాస్కర్‌నాయక్, వైస్ ఎంపీపీ మటయ్య, వివిధ హోదాలలో ఉన్న సర్పంచ్లు, యం.పి.టి.సి లు,పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ ఇంటర్లో ప్రవేశాలకు మరోసారి గడువు పెంపు

నవతెలంగాణ-నాంపల్లి

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ ఇంటర్లో చేరేందుకు ప్రభుత్వం మరోసారి గడువును పెంచినట్లు నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యయన కేంద్రం సమన్వయకర్త, ప్రిన్సిపల్ గంధం మోహన్ రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 9 నుండి 13 లోపు ప్రవేశాలు పొందేందుకు ప్రభుత్వం ప్రత్యేక అనుమతినిచ్చినట్లు ఆయన తెలిపారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యాసకులు ప్రవేశాలను పొందాలని ఆయన సూచించారు. పూర్తి వివరాలకు అధ్యయన కేంద్రం సహాయ సమన్వయకర్త ఎస్.శ్రీనివాస్ 9160389007 ను సంప్రదించాలని పేర్కొన్నారు.



ఆర్థిక సాయం

నవతెలంగాణ-డిండి

డిండి మండల కేంద్రానికి చెందిన కొలువుల కృష్ణయ్య ముదిరాజ్ అనారోగ్యంతో మృతి చెందడంతో అతని కుటుంబానికి ఆర్థిక సాయం చేసినట్టు డిండి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గిరమోని శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం తరపున కొలువుల కృష్ణయ్య ముదిరాజ్ అకాల మరణం చెందినందుకు ఆయన కుటుంబానికి 15 వేల రూపాయలు ఆర్థిక సాయం ముదిరాజ్ సంఘం అందచేశారన్నారు.. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి పోలం శీను, కోశాధికారి బలుమూరు సాయిబాబు, ఆడిటర్ కటికర్ల కర్నాకర్, రాము తదితర సంఘం నాయకులు పాల్గొన్నారు.



పిల్లి రామరాజు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నల్లగొండ

బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, 8వ వార్డు కౌన్సిలర్, ఆర్వీఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ 40 వ జన్మదిన వేడుకలు శనివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మరిగూడ బైపాస్ నుండి గంధంవారిగూడెం వరకు దాదాపు 1000 బైకులతో కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని గంధ వారిగూడెంలోని తన నివాసం వద్ద ఏర్పాటుచేసిన పుట్టినరోజు వేడుకల్లో రామరాజు యాదవ్ 40 కేజీల భారీ కేకును కట్ చేసి జన్మదిన వేడుకలు కార్యకర్తలు, అభిమానుల మధ్య జరుపుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా నివాసం వద్ద ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో దాదాపు 500 మంది కార్యకర్తలు రక్తదానం చేశారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి పిల్లి రామరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పట్టణంలో ఉన్న అన్ని అనాథాశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, నియోజకవర్గ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసు నమోదు

నాగార్జునసాగర్ : జనవరి 1వ తేదీ నూతన సంవత్సర వేడుకల లో భాగంగా హిల్ కాలనీ లోని గల ప్రాజెక్టు హౌస్ నందు నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న కొంత మంది యువకులు శ్రీకాంత్, షేక్ మీరావలి మరియు కామిని కార్తీక్ లను తీవ్రంగా గాయపరిచిన వ్యక్తులపై హత్యాయత్నం కేసు నమోదు చేయడం జరిగింది.శనివారం నాడు అట్టి కేసు విచారణ లో భాగంగా హత్య యత్నం చేసి గాయపరిచిన నిందితులు పొట్టిపోగు అఖిల్, అందుగుల రాహుల్, గుడిపల్లి నాగార్జున మరియు ఇంకా ఇద్దరు మైనర్ యువకులను నాగార్జునసాగర్ సర్కిల్ సిఐ నాగరాజు అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడం జరిగింది. ఈ సమావేశంలో యస్.ఐ రాంబాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.